



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 187 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు శుక్రవారం 13 మార్చి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :187 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE FRI 13 MARCH 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



## ఫరూక్ అబ్దుల్లాపై నాన్ బెయిలబుల్ వారెంట్

- జేకేసీఏ స్కామ్ కేసులో ఫరూక్ అబ్దుల్లాకు నాన్ బెయిలబుల్ వారెంట్
- వ్యక్తిగత హాజరు మినహాయింపు పిటిషన్‌ను తిరస్కరించిన శ్రీనగర్ కోర్టు
- క్రికెట్ నిధుల దుర్వినియోగంపై సీబీఐ గతంలోనే ఛార్జిషీట్ దాఖలు
- మార్చి 30కి తదుపరి విచారణను వాయిదా వేసిన న్యాయస్థానం

మిగతా 2లో




## గల్ఫ్‌లో అమెరికా సైనిక స్థావరాలు ఎత్తేయాల్సిందే..

### లేదంటే అటాక్ చేస్తూనే ఉంటాం

### ఇరాన్ సుప్రీం లీడర్ ఫస్ట్ రియాక్షన్

పెన్ పవర్ డెస్క్:గల్ఫ్ లో ఉన్న అమెరికా సైనిక స్థావరాలు ఎత్తేయాల్సిందే.. లేదంటే అటాక్ చేస్తూనే ఉంటాం.. ఇది ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ ఫస్ట్ రియాక్షన్. ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతొల్లా అలీ ఖమేనీ మరణించిన తర్వాత కొత్తగా అపాయింట్ అయిన మొజ్తాబా ఖమేనీ.. చాలా రోజులుగా మౌనం వహిస్తూ.. గురువారం (మార్చి 12) తొలిసారిగా స్పందించారు. ఈ సందర్భంగా అమెరికా, ఇజ్రాయెల్ సహా వాటి

మిగతా 2లో




# దేశంలోనే తొలి అటానమస్ షిప్ యార్డ్...

## జువ్వలదిన్నెలో శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేశ్

- నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెలో అటానమస్ షిప్ యార్డ్‌కు మంత్రి లోకేశ్ శంకుస్థాపన
- సాగర్ డిఫెన్స్ సంస్థ తొలి దశలో రూ.45 కోట్ల పెట్టుబడి
- వెయ్యి మందికి పైగా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు
- ఏపీని మారిటైం రోబోటిక్స్ హబ్‌గా మార్చడమే లక్ష్యం
- 2026 నవంబర్ నాటికి వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభం




పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, రక్షణ రంగాల్లో మరో కీలక ముందడుగు పడింది. దేశ సముద్ర సాంకేతిక సామర్థ్యాలను గణనీయంగా పెంచే దిశగా నెల్లూరు జిల్లా బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద దేశంలోనే మొట్టమొదటి అటానమస్ మారిటైం షిప్ యార్డ్, సిస్టమ్స్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ గురువారం శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును అభివృద్ధి చేయనుంది. శంకుస్థాపన కార్యక్రమానికి జువ్వలదిన్నె చేరుకున్న మంత్రి లోకేశ్ కు సాగర్ డిఫెన్స్ సంస్థ నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం

మిగతా 2లో

## పన్ను ఎగవేతదారులు తప్పించుకోవడానికి వీల్లేదు

- పన్ను ఎగవేతలను అరికట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- ఇతర రాష్ట్రాల్లో ఉంటూ ఏపీలో పనిచేసే కాంట్రాక్టర్లపై ప్రత్యేక దృష్టి
- పన్ను ఎగవేతదారులను గుర్తించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం
- ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం నుంచి అందే లబ్ధిని వివరిస్తూ సంక్షేమ లేఖ ఇవ్వాలని ఆదేశం
- పథకాల అమలులో పూర్తి పారదర్శకత తీసుకురావడమే లక్ష్యమని వెల్లడి

మిగతా 2లో



## వడగాలుల వల్ల ఒక్క మరణం కూడా జరగడానికి వీల్లేదు

### కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

- రెండో రోజు కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు సమీక్ష
- వడదెబ్బ మరణాలు నివారించాలని స్పష్టమైన ఆదేశం
- వైద్యంలో ఏఐ, టెక్నాలజీ వినియోగాన్ని పెంచాలని సూచన
- 108 అంబులెన్సులు వేగంగా చేరేలా చర్యలు చేపట్టాలి
- ఉపాధి కూలీలు, పశువుల కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టీకరణ

మిగతా 2లో



## హోర్ముజ్ మీదుగా భారత్ వచ్చే నౌకల ప్రయాణంపై ఇరాన్‌తో చర్చించాం

- దేశ ఇంధన భద్రతపై చర్చించినట్లు రణధీర్ జైశ్వాల్ వెల్లడి
- డీజిల్ సరఫరా కోసం బంగ్లాదేశ్, శ్రీలంక, మాల్దీవుల నుంచి విజ్ఞప్తులు వచ్చాయని వెల్లడి
- ముందుగా మన దేశ అవసరాలను కేంద్రం పరిగణనలోకి తీసుకుంటుందన్న భారత్

పెన్ పవర్ డెస్క్:హోర్ముజ్ జలసంధి మీదుగా భారత్‌కు వచ్చే నౌకల ప్రయాణం గురించి ఇరాన్‌తో చర్చిం చామని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ అన్నారు. దేశ ఇంధన భద్ర తపై ఆ దేశంతో చర్చించినట్లు తెలిపారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడు తూ, డీజిల్ సరఫరా కోసం బంగ్లాదేశ్ ప్రభు త్వం విజ్ఞప్తి చేసిందని అన్నారు. శ్రీలంక, మాల్దీవుల నుంచి కూడా ఇదే తరహా అభ్యర్థనలు వచ్చాయని కానీ ముందుగా మన దేశ అవసరాలను కేంద్రం

మిగతా 2లో






## ఇది ప్రారంభం మాత్రమే... గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది

- దేశానికి ఇంధన సంక్షోభం ముంచుకొస్తోందని రాహుల్ గాంధీ హెచ్చరిక
- గ్యాస్, పెట్రోల్, ఎల్పీజీ సరఫరాలో తీవ్ర సమస్యలు తప్పవని ఆందోళన
- ప్రభుత్వ తప్పుడు విదేశాంగ విధానాలే ఈ పరిస్థితికి కారణమని విమర్శ
- ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని సూచన
- ఈ అంశంపై మాట్లాడేందుకు లోక్‌సభలో అనుమతి నిరాకరించారని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, దేశ ఇంధన భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తప్పుడు విదేశాంగ విధానాల కారణంగా దేశం త్వరలో గ్యాస్, పెట్రోల్ వంటి ఇంధనాల

మిగతా 2లో

## సీఎం చంద్రబాబు అభినందించడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన మంత్రి కందుల దుర్గేశ్

- ఏపీ పర్యాటక రంగంలోకి పెట్టుబడులు.. సీఎం చంద్రబాబు ప్రశంసలు
- విశాఖలో భారీ అమ్యూజ్‌మెంట్ పార్క్
- రూ.100 కోట్లతో ఒప్పందం
- ముంబై పర్యటన విజయవంతం అయిందన్న మంత్రి కందుల దుర్గేశ్



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలోకి పెట్టుబడులను ఆకర్షించేందుకు తాను జరిపిన ముంబై పర్యటనను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించడంపై రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేశ్ ఆనందం వ్యక్తం చేశారు. సీఎం ప్రశంసలు తనలో మరింత ఉత్సాహాన్ని నింపాయని ఆయన తెలిపారు.ముంబయిలో జరిగిన ఐఏపీఐ ఎక్స్‌పోలో తాను పాల్గొని, రాష్ట్ర పర్యాటక పాలసీ, పెట్టుబడిదారులకు అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి వివరించినట్లు మంత్రి తెలిపారు. దీనికి అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు. ప్రముఖ సంస్థ 'మోడ్రన్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్' విశాఖపట్నంలో రూ.100 కోట్ల పెట్టుబడితో ఒక భారీ అమ్యూజ్‌మెంట్

మిగతా 2లో



## ఇఫ్తార్ విందులు సరే... రంజాన్ తోఫా ఏది?

- రంజాన్ తోఫా ఇవ్వకుండా ఇఫ్తార్ విందులు ఎందుకని ప్రభుత్వానికి ప్రశ్న
- చంద్రబాబు మోదీకి, బీజేపీకి భయపడుతున్నారని ఆరోపణ
- మైనారిటీ సంక్షేమంపై కూటమి ప్రభుత్వానిది బూటకమని విమర్శ
- వెంటనే పేద ముస్లింలకు తోఫా పంపిణీ చేయాలని డిమాండ్

మిగతా 2లో

## వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అనుచరుడి అరెస్ట్

- కర్నాటి వీరభద్రరావును అరెస్ట్ చేసిన విజయవాడ పటమట పోలీసులు
- హైకోర్టు అడ్వకేట్‌ను నిర్బంధించి బలవంతంగా ఆస్తులు రాయించుకున్నట్టు ఆరోపణలు
- పరారీలో ఉన్న మరో నిందితుడు కర్నాటి సతీశ్

మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# ఇంటి అమ్మాయిలను కాపాడుకుందాం!

కేంద్ర ప్రభుత్వం 2025 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో మహిళల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకోని హ్యూమన్ పపిల్లోమ వైరస్ టీకా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. మన రాష్ట్రంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ కింగ్ కోటి ఆసుపత్రి నుంచి ఈ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఇక ఈ టీకా కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 8వ తారీఖున మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని ఆరోగ్య కేంద్రాలలో ప్రారంభమయింది. హ్యూమన్ పపిల్లోమ వైరస్ లైంగిక సంపర్కం వల్ల సంక్రమించే వ్యాధి. హ్యూమన్ పపిల్లోమ వైరస్‌లు మొత్తం 200 రకాల వరకు ఉన్నాయి.. ఇందుకు గర్భాశయ కాన్సర్‌కు కారణమయ్యేవి 6,11,16,18 రకానికి సంబంధించినవి. ఎక్కువ మంది మహిళలు ఈ వైరస్ బారిన పడి కేన్సర్ బాధితులుగా మారుతున్నారు.. ఈ కేన్సర్‌ను ఎదుర్కొంటున్న వారిలో పెళ్లిళ్లు అయిన మహిళలే అధికంగా ఉంటున్నారు.. ప్రారంభ స్థాయిలోనే ఈ వైరస్‌ను అరికట్టాలన్నది ప్రభుత్వ ఆశయం. అందుకే కేంద్ర ప్రభుత్వం 14. సం? దాటి 15 సం?లోపు , అమ్మాయిలకు ఈ వాక్సిన్ ఇవ్వాలన్నది టార్కెట్‌గా నిర్ణయించు కున్నది. ఈ స్కీంలో బాగంగా 14 సం.నిండిన బాలికలకు గర్థాసిల్- 4 వాక్సిన్‌ను ఒక డోస్ ఇస్తారు. ఈ వాక్సిన్ అమ్మాయిల్లో వైరస్ నిరోధక శక్తిని పెంపొందిస్తుంది. గర్భాశయ కేన్సర్ పట్ల మన సమాజంలో అవగాహన చాలా తక్కువ. సెక్స్‌లో పాల్గొన్నప్పుడు అధిక రక్త స్రావం, ఋతు క్రమంలో ఎక్కువ రోజులు రక్తస్రావం, ఆ సందర్భంగా ఋతు క్రమం రావడం, ఋతు క్రమంలో దుర్గంధం ఉండడం మొద లైనవి గర్భాశయ కాన్సర్‌కు ముందస్తు హెచ్చరికలు..ఈ నెల 8వ తారీఖు నుండి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో, ఏరియా జిల్లా వైద్య ఆసుపత్రి కేంద్రాలో ఉదయం 10 గం? నుండి మ 2 గం ? వరకు 14 సం ? నిండి 15 సం ? దాటని అమ్మాయిలకు సింగల్ డోస్గా గర్థసిల్ - 4 అనే వాక్సిన్ ఇస్తారు.. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ వాక్సిన్‌ను ఉచితంగా అందిస్తుంది. టీకా తీసుకోవాల్సిన అమ్మాయిల తల్లితండ్రులు యూ-విన్ సైట్ ద్వారా అమ్మాయి పేరు రిజిస్టర్ చేసుకోవాలి. అమ్మాయిలకు టీకా వేయాలంటే తల్లితండ్రులు అంగీకారం తప్పనిసరి. గర్భంతో ఉన్న మహిళలు ఈ వాక్సిన్ వేసుకోరాదు. అనారోగ్య సమస్యలు, జ్వరంతో బాధపడుతున్న వారు కుదుట పడే వరకు అగడం మంచిది. గతంలో హెచ్.పి.వి టీకా కాని తీసుకుని ఉంటే మళ్లి తీసుకోవాల్సిన అవసరం లేదు. కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే కుటుంబంలోని మహిళ ఆరోగ్యంగా ఉండాలి. ఎందరో మహిళలు హెచ్.పి.వి వైరస్ బారిన పడి ఆసుపత్రుల చుట్టు తిరుగుతూ ఆర్థికంగా నష్టపోతున్నారు. గర్భాశయ కేన్సర్‌పై అవగాహన లేక ఎన్నో కుటుంబాలు ఆ ఇంటి తల్లులను కోల్పోతున్నాయి.. ప్రభుత్వం ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలనే ఉద్దేశంతో 14 సం. నిండిన అందరు అమ్మాయిలకు వాక్సిన్ ఇవ్వడానికి పూనుకుంది. ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణంలో మన మందరం బాగస్వాములమవుదాం. మన ఇంటి అమ్మాయిలను కాపాడుకుందాం.

# గల్ఫ్‌లో అమెరికా సైనిక స్థావరాలు ఎత్తేయాల్సిందే..

- మొదటి పేజి తరువాయి

మిత్ర దేశాలకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

**ఖమేనీ స్టేట్‌మెంట్స్:**

హర్మ్యాజ్ జలసంధి మేసే ఉంటుంది
మిత్ర దేశాలతో స్నేహం కొనసాగుతుంది
కానీ అమెరికాతో అంటకాగితే పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది
పశ్చిమాసియాలో ఉన్న అమెరికా ఆర్మీ బేస్ క్యాంపులను ఎత్తేయాలి
లేదంటే వాటిపైన మరింత తీవ్రంగా దాడి చేస్తాం
సైనిక స్థావరాలు మూసేవరకు టార్గెట్ చేస్తూనే ఉంటాం
హర్మ్యాజ్ జలసంధిని బ్లాక్ చేసే ప్రాంతాన్ని వాడుకుంటూ యుద్ధంలో పైచేయి సాధిస్తాం
గల్ఫ్ దేశాలు అమెరికా మిలిటరీ బేస్ లను మూసివేయాలి
లేదంటే మా ఫస్ట్ టార్గెట్స్ అవే అవుతాయి

ఆయతొల్లా ఖమేనీపై జరిగిన దాడిలో ఆయన కుమారుడైన మొజ్తాబా ఖమేనీ గాయపడినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇన్నాళ్లుగా మౌనంగా ఉన్న ఆయన తొలిసారి ఇరాన్ ప్రజలను ఉద్దేశించి సందేశం పంపారు. అదే విధంగా అమెరికాతో పాటు దాని మిత్ర దేశాలు, పొరుగు దేశాలకు కూడా స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఖమేనీ పంపిన సందేశాన్ని ఇరాన్ ప్రభుత్వ టీవీలో న్యూస్ ప్రజెంటర్ చదివి వినిపించారు.

# దేశంలోనే తొలి అటానమస్ షిప్ యార్డ్...

- మొదటి పేజి తరువాయి

పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సందర్శించి, ప్రాజెక్ట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం కూటమి ప్రభుత్వం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ సమీపంలో 29.58 ఎకరాల భూమిని లీజు ప్రాతిపదికన కేటాయించింది. ఇందులో 7.58 ఎకరాల వాటర్ ఫ్రంట్ ల్యాండ్ కూడా ఉండటం విశేషం. మొదటి దశలో సాగర్ డిఫెన్స్ సంస్థ రూ.45 కోట్ల పెట్టుబడి పెట్టనుండగా, దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వెయ్యి మందికి పైగా యువతకు ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్ డెవలప్‌మెంట్, మెరైన్ ఇంజనీరింగ్, పరిశోధన-అభివృద్ధి వంటి కీలక రంగాల్లో ఉపాధి లభిస్తుంది. 2026 నవంబర్ నాటికి ఈ కేంద్రంలో వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టును మొత్తం 200 ఎకరాల్లో అభివృద్ధి చేయనున్నారు. ఈ కేంద్రం ఏర్పాటుతో బ్లూ ఎకానమీ, మారిటైం ఆవిష్కరణలు బలోపేతం కావడంతో పాటు, ఆంధ్రప్రదేశ్‌ను మారిటైం రోబోటిక్స్, అటానమస్ షిప్ బిల్డింగ్ హబ్‌గా నిలబెట్టాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అంతకుముందు, జిల్లాకు విచ్చేసిన మంత్రి నారా లోకేశ్ కు బోగోలు మండలం కప్పరాలతిప్ప వద్ద నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రశాంతి రెడ్డి, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, పి.సునీల్ కుమార్, ఎన్.విజయశ్రీ, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఎమ్మెల్సీలు, సాగర్ డిఫెన్స్ సీఈవో కెప్టెన్ నికుంజ్ పరాశర్ తదితరులు పాల్గొన్నారు.

# పన్ను ఎగవేతదారులు తప్పించుకోవడానికి వీల్లేదు

రాష్ట్రంలో పన్ను ఎగవేతలను నిరోధించేందుకు పటిష్ఠమైన కార్యాచరణ చేపట్టాలని, ఇందుకోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతను వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అమరావతిలో కొనసాగుతున్న ఆరో జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో భాగంగా ఆయన ఆదాయార్జన శాఖలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పన్ను ఎగవేతలపై కఠినంగా వ్యవహరించాలని, అయితే పన్ను చెల్లింపుదారులను అనవసరంగా వేధించవద్దని స్పష్టం చేశారు.కొందరు కాంట్రాక్టర్లు తమ కార్యాలయాలను పొరుగు రాష్ట్రాల్లో ఏర్పాటు చేసుకొని, ఆంధ్రప్రదేశ్‌లో పనులు చేస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. జాతీయ రహదారులు, రైల్వేలు, ఇతర ప్రాజెక్టుల పనులు చేస్తున్నప్పటికీ, వారి నుంచి రాష్ట్రానికి రావాల్సిన పన్నులు రావడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. టెండర్లు, వర్క్ ఆర్డర్లలో ఉన్న కాంట్రాక్టర్ల నుంచి ఆదాయం రాబట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టుల కాంట్రాక్టర్లు చెల్లించే పన్నులు మన రాష్ట్ర ఖజానాకే చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గట్టిగా చెప్పారు."పారిశ్రామిక, సేవా రంగాల్లో వృద్ధి నమోదైతేనే ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం వస్తుంది. ప్రతి రంగంలోనూ వృద్ధి సాధించడం ద్వారా నిర్దేశిత జీఎస్‌డీపీ లక్ష్యాన్ని చేరుకోవాలి" అని చంద్రబాబు అన్నారు. పన్ను ఎగవేతలకు పాల్పడి ఎవరూ తప్పించుకోవడానికి వీల్లేదని, చట్ట ప్రకారం ప్రతి ఒక్కరూ పన్నులు చెల్లించేలా చూడాలని ఆయన దిశానిర్దేశం చేశారు. పన్ను వసూళ్ల విషయంలో కఠిన వైఖరి అవలంబిస్తూనే, నిజాయితీపరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.

**ప్రతి లబ్ధిదారుడికి 'సంక్షేమ లేఖ'**

సూపర్ సిక్స్ సహా ఇతర సంక్షేమ పథకాల అమలులో పూర్తిస్థాయి పారదర్శకత తీసుకురావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం నుంచి అందుతున్న ప్రయోజనాలను వివరిస్తూ 'సంక్షేమ లేఖ' అందజేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "ప్రతి నెలా ఏ కుటుంబానికి పెన్షన్, ఉచిత సిలెండర్, తల్లికి వందనం వంటి పథకాల ద్వారా ఎంత లబ్ధి చేకూరుతుందో స్పష్టంగా తెలియజేస్తూ లేఖ ఇవ్వాలి. దీనివల్ల ప్రభుత్వ పనితీరులో పారదర్శకతతో పాటు, లబ్ధిదారుల్లో పథకాలపై యాజమాన్య భావన పెరుగుతుంది" అని అన్నారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి త్వరలోనే ఒక క్యాలెండర్‌ను కూడా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.

"పెట్టుబడుల గురించి ఎలా ఆలోచిస్తున్నామో, అదే స్థాయిలో పేదల సంక్షేమం, వారి సాధికారత గురించి కూడా కలెక్టర్లు ఆలోచించాలి. సంపద సృష్టితో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ ధ్యేయం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం కింద మార్చి 9 నాటికి 50.45 కోట్ల ప్రయాణాలు నమోదయ్యాయని, ఇందుకోసం ఆర్టీసీకి ప్రభుత్వం రూ.1,775 కోట్లు రీయింబర్స్ చేసిందని తెలిపారు.సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాలని కలెక్టర్లకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఉగాది నాటికి 2.5 లక్షల సామూహిక గృహప్రవేశాలు నిర్వహించాలని, ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమతూకంగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన అధికారులకు సూచించారు.

# వడగాలుల వల్ల ఒక్క మరణం కూడా జరగడానికి వీల్లేదు

ఈసారి వేసవి తీవ్రత ఎక్కువగా ఉంటుందన్న అంచనాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. వడగాలుల కారణంగా రాష్ట్రంలో ఒక్క మరణం కూడా సంభవించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను గట్టిగా ఆదేశించారు. అమరావతిలో రెండో రోజు కొనసాగుతున్న 6వ జిల్లాల కలెక్టర్ల సదస్సులో ఆయన వైద్యారోగ్యం, వేసవి ప్రణాళికలపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. వేసవిలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఎండలో పనిచేసే ఉపాధి హామీ కూలీల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పశువుల కోసం నిర్మించిన నీటి తొట్టెలను నిరంతరం నీటితో నింపాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అమలవుతున్న పశు బీమా పథకాన్ని సమర్థంగా అమలు చేయాలన్నారు.

వైద్యారోగ్య రంగంపైనా సీఎం పలు కీలక సూచనలు చేశారు. కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో వైద్య పరీక్షలు చేసే వ్యవస్థలను అందుబాటులోకి తేవడాన్ని అభినందించారు. తక్కువ ఖర్చుతో, సులభంగా తరలించగలిగే వైద్య పరికరాలను తయారు చేయాలని సూచించారు.

మారుమూల ప్రాంతాలకు సైతం 108 అంబులెన్సులు వేగంగా చేరుకునేలా రూట్ ఆప్టిమైజేషన్ చేయాలని ఆదేశించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ హబ్ (ఆర్టీఐహెచ్) ద్వారా మరిన్ని ఆవిష్కరణలు చేసి ప్రజారోగ్యాన్ని మెరుగుపరచాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

# వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అనుచరుడి అరెస్ట్

వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రధాన అనుచరుడు కర్నాటి వీరభద్రరావును విజయవాడ పటమట పోలీసులు ఈరోజు అరెస్టు చేశారు. ఏపీ హైకోర్టు అడ్వకేట్‌ను కిడ్నాప్ చేసి, నిర్బంధించి హింసించినట్లు నమోదైన కేసులో వీరభద్రరావును ఏ-1గా పోలీసులు చేర్చారు.కేసు వివరాల్లోకి వెళితే... 2023 నవంబర్ 7వ తేదీన హైకోర్టు అడ్వకేట్‌ను అక్రమంగా నిర్బంధించి, తీవ్రంగా హింసించినట్లు ఆరోపణలు ఉన్నాయి. తనపై దొంగ కేసులు పెట్టి, కిడ్నాప్ చేసి, ప్రాణభయం చూపించి బలవంతంగా ఆస్తులు రాయించుకున్నారని సదరు అడ్వకేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కిడ్నాప్ ఉదంతంలో అప్పటి డీఎస్పీ పల్లంరాజు, ఎస్ఐ రబ్బానీ నిందితులకు సహకరించినట్లు విచారణలో తేలింది. వీరు ఇప్పటికే శాఖాపరమైన చర్యల్లో భాగంగా సస్పెన్షన్‌లో ఉన్నారు.ఈ కేసులో కర్నాటి వీరభద్రరావుతో పాటు కర్నాటి సతీశ్‌లపై కూడా తీవ్రమైన అభియోగాలు ఉన్నాయి. వీరిద్దరూ పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి అత్యంత సన్నిహితులుగా పేరు పొందారు. వీరభద్రరావు అరెస్టుతో ఈ కేసులో కీలక పురోగతి లభించినట్లయింది. మరో నిందితుడు కర్నాటి సతీశ్ కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ కేసులో విజయవాడ పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# ఇఫ్తార్ విందులు సరే.. రంజాన్ తోఫా ఏది?

ప్రభుత్వం ఇచ్చే ఇఫ్తార్ విందులు బాగానే ఉన్నాయని, కానీ పేద ముస్లింలకు ఇస్తానన్న 'రంజాన్ తోఫా' సంగతేంటని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ముఖ్యమంత్రి చంద్రబాబును సూటిగా ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 'చంద్రన్న తోఫా' ఇస్తామని చెప్పి, రెండేళ్లుగా ఎందుకు అమలు చేయడం లేదని ఆమె నిలదీశారు.

ఈ సందర్భంగా షర్మిల సోషల్ మీడియాలో స్పందిస్తూ... "రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న ప్రభుత్వానికి, 12 లక్షల పేద ముస్లిం కుటుంబాలకు తోఫా ఇవ్వడానికి అవసరమైన రూ.65 కోట్లు బరువయ్యాయా?" అని విమర్శించారు. గతంలో తోఫా ఇవ్వనందుకు జగన్‌కు ముస్లింలు బుద్ధి చెప్పారని, ఇప్పుడు మీకు ఎలా చెప్పాలో ఆలోచించాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు.కూటమి ప్రభుత్వం చెబుతున్న మైనారిటీ సంక్షేమం అంతా బూటకమని షర్మిల ఆరోపించారు. "చంద్రబాబు ప్రధాని మోదీకి వణుకుతున్నారు. బీజేపీకి, ఆర్ఎస్ఎస్ భావజాలానికి ముఖ్యమంత్రి గులాంగిరీ చేస్తున్నారు. మైనారిటీలకు నిధులిస్తే తమ సంక్షేమం ఎక్కడ ఆగిపోతుందోనని భయపడుతున్నారు"

అని ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబుకు మైనారిటీల అభివృద్ధిపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే, తక్షణమే పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను పంపిణీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# ఫరూక్ అబ్దుల్లాపై నాన్ బెయిలబుల్ వారెంట్

జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లాకు శ్రీనగర్ కోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జమ్మూకశ్మీర్ క్రికెట్ అసోసియేషన్ (జేకేసీఏ) నిధుల దుర్వినియోగం కేసులో ఆయనపై గురువారం నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. ఈ కేసు విచారణలో భాగంగా వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని ఫరూక్ అబ్దుల్లా దాఖలు చేసిన పిటిషన్‌ను శ్రీనగర్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు తిరస్కరించింది. తక్షణమే ఆయనపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణను మార్చి 30వ తేదీకి వాయిదా వేసింది. జేకేసీఏలో జరిగిన ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఈ కేసులో నిందితులపై అభియోగాల నమోదు ప్రక్రియ కోసం గురువారం కోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగానే న్యాయస్థానం ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది. జేకేసీఏ అధ్యక్షుడిగా ఫరూక్ అబ్దుల్లా ఉన్న సమయంలో క్రికెట్ అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను పక్కదారి పట్టించారని, భారీగా దుర్వినియోగం జరిగిందని ప్రధాన ఆరోపణగా ఉంది. ఈ కుంభకోణంపై ఇప్పటికే దర్యాప్తు చేపట్టిన కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ), ఫరూక్ అబ్దుల్లాతో పాటు పలువురిపై రణబీర్ పీనల్ కోడ్ (ఆర్‌పీసీ)లోని సెక్షన్ 120-బి (కుట్ర), 406 (విశ్వాసఘాతుకం), 409 (ప్రభుత్వ ఉద్యోగిగా నిధుల దుర్వినియోగం) కింద ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది.

ఫరూక్ అబ్దుల్లాతో పాటు జేకేసీఏ మాజీ అధికారులు అహ్సాన్ అహ్మద్ మీర్జా, మహ్మద్ సలీం ఖాన్, బషీర్ అహ్మద్ మిస్గర్‌లను కూడా సీబీఐ నిందితులుగా చేర్చింది. కోట్లాది రూపాయల నిధులు పక్కదారి పట్టినట్టు దర్యాప్తులో తేలిందని సీబీఐ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. చాలాకాలంగా కొనసాగుతున్న ఈ కేసులో, తాజా కోర్టు ఆదేశాలతో విచారణ ప్రక్రియ వేగవంతం కానుంది.

# సీఎం చంద్రబాబు అభినందించడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన మంత్రి కందుల దుర్గేశ్

- మొదటి పేజి తరువాయి

పార్క్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చినట్లు వెల్లడించారు.

ఈ పర్యటనలోనే ఏఐ ఆధారిత సినిమా, స్కిల్ డెవలప్‌మెంట్ అవకాశాలపై యూరోస్ సంస్థ ప్రతినిధులతో ఫలప్రదమైన చర్చలు జరిపినట్లు దుర్గేశ్ వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశంతో అమరావతిలో 'క్రియేటివ్ సిటీ'ని ఏర్పాటు చేసి, రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీకి కొత్త అవకాశాలు సృష్టించేందుకు అన్ని రకాలుగా కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# ఇది ప్రారంభం మాత్రమే... గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది

- మొదటి పేజి తరువాయి

విషయంలో తీవ్ర సవాళ్లు ఎదుర్కోబోతోందని హెచ్చరించారు. గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది... ఇది ప్రారంభం మాత్రమే అని అన్నారు. ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే మేల్కొని, తగిన ఏర్పాట్లు చేయాలని గురువారం డిమాండ్ చేశారు.పార్లమెంట్ వెలుపల విలేకరులతో మాట్లాడిన రాహుల్ గాంధీ, దేశంలో నెలకొన్న గ్యాస్, ఎల్పీజీ పరిస్థితిపై సభలో మాట్లాడేందుకు తాను ప్రయత్నించగా, తనకు అనుమతి లభించలేదని తెలిపారు. "సాధారణంగా సభలో మాట్లాడటానికి ఒక పద్ధతి ఉంటుంది. కానీ ఇప్పుడు కొత్త విధానం మొదలైనట్లుంది. నేను మాట్లాడాలనుకున్న అంశంపై ముందు మంత్రి నిర్ణయిస్తారు, ఆ తర్వాతే నేను మాట్లాడాలి. మళ్ళీ ఆ తర్వాత మంత్రి స్పందిస్తారు. ఈ కొత్త పద్ధతి ఆశ్చర్యంగా ఉంది" అంటూ ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ, "రాబోయే రోజుల్లో గ్యాస్, పెట్రోల్, అన్ని రకాల ఇంధనాలు పెద్ద సమస్యగా మారనున్నాయి. ఎందుకంటే మన ఇంధన భద్రత దెబ్బతింది. ప్రభుత్వ లోపభూయిష్ట విదేశాంగ విధానం ఈ సమస్యను సృష్టించింది. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రధాని మోదీ మేల్కొని సన్నాహాలు ప్రారంభించాలి. లేకపోతే కోట్లాది మంది ప్రజలు తీవ్రంగా ప్రభావితమవుతారు" అని స్పష్టం చేశారు.ఈ సమస్య కేవలం ఇరాన్ వంటి దేశాలు ఇంధన సరఫరాను అనుమతిస్తాయా లేదా అనేదాని కంటే చాలా పెద్దదని రాహుల్ అన్నారు. "మనం ఒక అస్థిరమైన కాలంలోకి అడుగుపెడుతున్నాం. భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా మన ప్రజలు ఇబ్బంది పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది" అని తెలిపారు.తాను చేస్తున్నది రాజకీయ విమర్శ కాదని, రాబోయే పెను ప్రమాదం గురించి కేవలం హెచ్చరిస్తున్నానని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. "ఇది రాజకీయ ప్రకటన కాదు. నా కళ్లకు ఓ పెద్ద సమస్య కనిపిస్తోంది. ప్రపంచం మారుతోంది, దాని నిర్మాణం కూడా మారుతోంది. కాబట్టి మనం కూడా మన ఆలోచనా ధోరణిని మార్చుకోవాలి. స్పష్టతతో పనిచేయకపోతే, మారుతున్న ప్రపంచంలో భారత్‌ను 'కేంద్రంగా' నిలపకపోతే సమస్యలు తప్పవు" అని ఆయన పేర్కొన్నారు.

# హోర్ముజ్ మీదుగా భారత్ వచ్చే నౌకల ప్రయాణంపై ఇరాన్‌తో చర్చించాం

- మొదటి పేజి తరువాయి

పరిగణ నలోకి తీసుకుంటోందని అన్నారు.ఇరాన్‌లో ప్రస్తుతం సుమారు 9 వేల మంది భారతీయులు ఉన్నారని ఆయన వెల్లడించారు. ఇందులో విద్యార్థులు, నౌక సిబ్బంది, వ్యాపారవేత్తలు, యాత్రికులు ఉన్నట్లు తెలిపారు. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం మొదలైనప్పటి నుంచి అక్కడి భారతీయులను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు చెప్పారు. స్వదేశానికి తిరిగి రావాలనుకునే భారతీయులందరికీ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. మన రాయబార కార్యాలయం అన్ని సమయాల్లో అందుబాటులో ఉంటుందని అన్నారు.ఆఫ్ఘనిస్థాన్‌తో ఘర్షణకు భారత్ కారణమని పాకిస్థాన్ ఆరోపణలు చేయడంపై రణధీర్ జైస్వాల్ స్పందించారు. పాకిస్థాన్‌వి నిరాధార ఆరోపణలని అన్నారు. తమ తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి భారత్‌పై నిందలు వేయడం పాకిస్థాన్‌కు అలవాటే అన్నారు. దశాబ్దాలుగా సీమాంతర ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ పెంచి పోషిస్తోందని మండిపడ్డారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్ మార్చి 12**

అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా కందుకూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గురువారం ప్రారంభించారు. మొదట పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరూ కలిసి వేసవికాలం సందర్భంగా అమరజీవి విగ్రహం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అని అన్నారు. అభివృద్ధి విషయంలో కూడా తమ వంతుగా ముందడుగు వేస్తున్నారు అని అన్నారు. ఆర్యవైశ్యులకు ఏ అవసరం వచ్చినా తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని అన్నారు. త్వరలోనే పెద్ద బజారు, బ్యాంకు బజారు రోడ్లను అభివృద్ధి నిధులు కేటాయించాం, త్వరలోనే పనులు మొదలవుతాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. ఆర్టీసీడిపో పక్కనున్న స్మశానంలో అంతిమ సంస్కారాల కోసం ఎలక్ట్రికల్ పరికరాలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేశారు. ఆ స్మశానం అభివృద్ధికి అభివృద్ధికి సహకరించేందుకు విపిజి జువెలర్స్ యజమాని వేముల సుకుమార్ గుప్తా ముందుకు రాగా, ఎమ్మెల్యే ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. అనూష, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్, డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు, ఆర్యవైశ్య మీడియా ఛైర్మెన్ చక్కా వెంకట కేశవరావు, చీదెళ్ళ వేణుగోపాలరావు, కాకుమాని ప్రవీణ్ కుమార్, కంకణాల వెంకటేశ్వర్లు, కోట వెంకట నరసింహం, తాతా లక్ష్మీనారాయణ, ఇస్కాల మధుసూదన్ రావు, పబ్బిశెట్టి వరదరాజ, గుర్రం చిన అల్లూరయ్య, రవ్వా శ్రీనివాసులు, ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, తటవర్తి శివ, చీదెళ్ల కృష్ణ, దేసు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెన్ పవర్

## MARKAPURAM మార్కాపురం

## మార్కాపురం - ప్రకాశం

# వైభవంగా వెలుగొండ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు





**కొనకనమిట్ల పెన్ పవర్ మార్చి 13**

మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వెలుగొండ శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారు గజ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. గజ వాహనంపై స్వామివారి విహారం ఆలయ ప్రాంగణంలో భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పరిసర గ్రామాలతో పాటు దూర ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. స్వామివారిని పూలతో శోభాయమానంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయం అవరణలో ఏర్పాటు చేసిన సత్రాలలో భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ఆధ్వర్యంలో 1 విద్యుత్ ప్రభ, వైసీపీ ఆధ్వర్యంలో 1 విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ రాజేష్ నేతృత్వంలో ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# జనహితం... వైసీపీ లక్ష్యం...

## ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## ఉత్సాహంగా తరలివచ్చిన పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు

## వైసిపి జెండాను రెపరెపలాడిస్తామన్న అన్న నేతలు







**మార్కాపురం పెన్ పవర్ మార్చి 12**

స్థానిక వైఎస్ఆర్ సీపీ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వైఎస్ఆర్సిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నా రాంబాబు ఆధ్వర్యంలో ఎంతో సందడిగా సాగాయి. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గడియార స్తంభం వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి అన్నా రాంబాబు, నియోజకవర్గ పరిశీలకులు బత్తుల అశోక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, వైయస్సార్ సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వెన్నా హనుమాన్ రెడ్డి, ఉడుముల శ్రీనివాస రెడ్డి వైసిపి నేతలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానుల సమక్షంలో నేతలు పార్టీ జెండాను ఆవిష్కరించి భారీ కేక్ ను కట్ చేసి ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ.. గత 15 ఏళ్లుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నారంటే అది ఒక చరిత్రని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి మీద ప్రజలకు ఉన్న నమ్మకమే ఇందుకు నిదర్శనమన్నారు. ఈరోజు జగన్ మోహన్ రెడ్డికి ప్రజల్లో కనిపిస్తున్న ఆదరణ చూస్తుంటే.. ఈ రాష్ట్ర ప్రజలకు వైయస్ రాజశేఖర్ రెడ్డి మీద ఉన్న ప్రేమ.. జగన్మోహన్ రెడ్డి మీద ఉన్న నమ్మకం ప్రతి ఒక్కరికి అర్థమవుతుందన్నారు. నియోజకవర్గ పరిశీలకులు బత్తుల అశోక్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ రాష్ట్ర ప్రజలకు అత్యుత్తమ పాలన అందించారని తెలిపారు. రుణమాఫీ,ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ, 108,104 సర్వీసులు, ఇలా ఎన్నో పథకాలు అమలుచేసి.. ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి పాలన అన్ని రాష్ట్రాలకి ఆదర్శంగా నిలిచిందని, ముఖ్యమంత్రుల్లో రాజశేఖర్ రెడ్డి ఒక రోల్ మోడల్ గా పేరు తెచ్చుకున్నారని అన్నారు. రాజశేఖర్ రెడ్డి పాలన కొనసాగించే దిశగా,వారి ఆశయాలను, ముందుకు తీసుకెళ్తూ వైయస్ జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లు ప్రజలకు సుభిక్ష పాలన అందించారని తెలిపారు. వైయస్సార్ సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వెన్న హనుమారెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను అభివృద్ధి చేసి కార్పొరేట్ వ్యవస్థకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్లలో రెండేళ్లు కోవిడ్ ఉన్నప్పటికీ ప్రజలకు అద్భుతమైన పాలన అందించారని తెలిపారు. అర్బన్ హెల్త్ సెంటర్లు, విలేజ్ క్లినిక్లు, గ్రామ వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలను తీసుకువచ్చి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యవస్థల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని అన్నారు. 66 లక్షల మందికి పెన్షన్లు అందించి.. వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు.. ప్రజలకు బాసటగా నిలిచారని అన్నారు. ఇలా గత ఐదు సంవత్సరాలు ప్రజలకు .. సంక్షేమ, అభివృద్ధి పాలన అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డిది అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టిన అధ్యక్షులు షేక్. సలీం, మాజీ మార్కెట్ చైర్మన్ గోలమారి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, 18వ బ్లాక్ ఇన్చార్జి సయ్యద్ గోఫూర్, తర్లుపాడు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మురారి వెంకటేశ్వర్లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నారా లోకేష్‌కి స్వాగతం పలికిన ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, మార్చి 12:**

నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె దగ్గర సాగర్ డిఫెన్స్ పరిశ్రమకు రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎంపీ, సహచర ఎమ్మెల్యేలతో కలిసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, లోకేష్ కి స్వాగతం పలికి, శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అనిల్ కుమార్‌కు పూర్తి అదనపు బాధ్యతలు



**కందుకూరు పెన్ పవర్ మార్చ్ 12**

కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీ నాగలక్ష్మి మెడికల్ లీవ్‌కు వెళ్లడంతో, శాఖ పనులు అంతరాయం లేకుండా కొనసాగించేందుకు చర్యలు తీసుకున్నారు.ఈ నేపథ్యంలో కందుకూరు మోటారు వాహనాల తనిఖీ అధికారి జె. అనిల్ కుమార్‌కు ప్రాంతీయ రవాణా అధికారి బాధ్యతలను పూర్తి అదనపు బాధ్యతలుగా అప్పగించినట్లు రవాణా కమిషనర్ వెల్లడించారు.కందుకూరు ఆర్టీఓ కార్యాలయ పరిధిలోని అన్ని పరిపాలనా, రవాణా సంబంధిత పనులను జె. అనిల్ కుమార్ పర్యవేక్షిస్తారని తెలిపారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రం పరిశీలన

### పరీక్షలు పారదర్శకంగా,క్రమశిక్షణతో నిర్వహించాలి : జాయింట్ డైరెక్టర్ ఎన్.గీత



**కొనకనమిట్ల పెన్ పవర్ మార్చి 12**

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పారదర్శకంగా,క్రమశిక్షణతో నిర్వహించాలని జిల్లా స్పెషల్ ఆఫీసర్,జాయింట్ డైరెక్టర్ ఎన్.గీత సూచించారు.గురువారం మండలంలోని పెదారికట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆమె సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణకు కేటాయించిన గదులు,విద్యార్థుల కూర్చునే ఏర్పాట్లు,తాగునీరు,విద్యుత్,పరిశుభ్రత వంటి సౌకర్యాలను ఆమె పరిశీలించారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శివకుమార్‌కు సూచించారు.అలాగే పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు.పరీక్షా విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని ఆమె ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు షేక్ డాంగే షరీఫ్,బరిగె నరసింహారావు సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బందికి రిఫ్రెషర్ ట్రైనింగ్...



**పుల్లల చెరువు పెన్ పవర్ మార్చి 12**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పుల్లల చెరువు మండల పరిషత్ కార్యాలయంలో మండల చెంచు ప్రాంత సచివాలయ సిబ్బందికి నాలెడ్జ్ ట్రాన్స్ఫర్ రిఫ్రెషర్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ట్రైకార్ మేనేజింగ్ డైరెక్టర్ సి.ఎ. మణికుమార్ ఆదేశాల మేరకు, పి.యం.యు సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ కిరణ్ కుమార్ సూచనలతో ఎం.పి.డి.ఓ మరియదాసు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.పుల్లల చెరువు--1, 2, శతకోడు, ముటుకుల, ఐ.టి.వరం--1, తెల్లగట్ల, ఎంద్రపల్లి, కొమరోలు, నరజముల తండా గ్రామాలకు చెందిన 9 సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, వీఆర్వోలు పాల్గొన్నారు. చెంచు గిరిజనులకు అందిస్తున్న సేవలపై ముఖ్యంగా ఆధార్, జనన--మరణ ధ్రువపత్రాలు, రైస్ కార్డు, అన్నదాత సుఖీభవ పథకం, భూముల మ్యూటేషన్ వంటి అంశాలపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.రిసోర్స్ పర్సన్‌గా పాడేరు ఐటిడిఏకు చెందిన ఆర్. రామగోపాల్ పాల్గొని ఆధార్, రైస్ కార్డు అప్డేట్లు, పథకాల రిజెక్షన్ కారణాలు, వారసత్వ భూముల బదిలీ విధానం, లేట్ బర్త్--డెత్ సర్టిఫికెట్ల ప్రక్రియ, బ్యాంక్ ఎన్పీసీఐ సమస్యల పరిష్కారంపై వివరించారు.ట్రైనింగ్ అనంతరం సిబ్బందికి ట్రైనింగ్ మెటీరియల్ అందజేశారు.అనంతరం ఎం.పి.డి.ఓ మరియదాసు మాట్లాడుతూ చెంచుల సంక్షేమ కార్యక్రమాల్లో సమన్వయంతో పనిచేసి వారికి వేగవంతంగా సేవలు అందించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో సచివాలయం ఎంపీడీవో చక్రవర్తి, పి.యం.యు ఏపీఐఓ మధుసూదనరావు, షేక్ కమురుద్దీన్, షేక్ మహబూబ్ బాషా, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ పర్సన్ కలివల సమ్యూయల్,అసిస్ట్ స్వచ్ఛంద సేవ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# పోరాటం నుంచి పుట్టిన శక్తి వైయస్ఆర్ సీపీ

## -ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కందుకూరు పెన్ పవర్, మార్చి 12:**

రాజన్న ఆశయ సాధనలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనకడుగు వేయకుండా ప్రజల నమ్మకంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి నిరంతరం ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం పోరాడుతుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ సందర్భంగా కందుకూరు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో జరిగిన జెండా ఆవిష్కరణ సభలో వక్తలు అభిప్రాయపడ్డారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పడి 16వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులందరికీ బుర్రా మధుసూదన్ యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నాయకత్వంలో కందుకూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్ పార్టీ నియోజకవర్గ మండల పట్టణ గ్రామ కమిటీలను నిర్మాణం చేసుకొని బలమైన పార్టీగా ఎదుగుతుందని నాయకులు తెలిపారు. ముందుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను వైకాపా కార్యాలయంలో ఎగురవేశారు. అనంతరం వైకాపా నాయకుల హర్షధ్వానాల మధ్య కేక ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, మండల అధ్యక్షులు ఈదర రమేష్,జిల్లా నాయకులు



తోకల కొండయ్య, చీమల రాజా, ఉప్పుటూరి నాగేశ్వరరావు, ముప్పవరపు కిషోర్, గేరా మనోహర్, గణేష్ గంగిరెడ్డి, యడ్ల మాధవరెడ్డి, తల్లపనేని గోపి,రావులకొల్లు బ్రహ్మానందం, పాశం కొండయ్య, వల్లూరి కోటేశ్వరరావు, ఉచ్చులూరి రవీంద్ర, షేక్ రహీం, తానికొండ హరిబాబు, ఎస్కే. మస్తాన్ వలీ, పల్నాటి చెన్నయ్య, జిల్లెలమూడి కోటేశ్వరరావు, కొత్తగొర్ల వసంత లక్ష్మి, దేవరకొండ ఆదిలక్ష్మి, షేక్ ఆదామ్బి, తన్నీరు ధరణి, కుంచాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# పకడ్బందీగా ఇంటర్మీడియట్ పరీక్షలు

### బుధవారం 14 మంది గురువారం 14 మంది పరీక్షలకు గైర్హాజరు

### ఒకేషనల్ సబ్జెక్టులన్నీ పరిసమాప్తి

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 12**

ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల్లో భాగంగా 14 వరోజు బుధవారంనాడు రెండవ సంవత్సరం విద్యార్థులకు పరీక్ష నిర్వహించ బడింది. వాణిజ్య శాస్త్రం -2 తో పాటు ఒకేషనల్ వారికి బ్రిడ్జి కోర్సు ఫిజికల్ సైన్సెస్ -2 ఈ రోజు నిర్వహించబడ్డాయి. దీంతో ఒకేషనల్ కోర్సులకు సంబంధించిన అన్ని సబ్జెక్టుల పరీక్షలు పూర్తయినట్లే. పరీక్ష కేంద్రాల్లో కస్టోడియన్ వి. పూర్ణ చంద్రుడు తనిఖీ నిర్వహించారు. పట్టణములోని మూడు పరీక్ష కేంద్రాలకు 163 మంది హాజరవ్వాల్సి ఉండగా 149 మంది హాజరు కాగా 14 మంది గైర్హాజరయ్యారు. కేంద్రాల వారీగా వివరాల వారిగా శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలో 113 మందికి 105 మంది హాజరు కాగా 8 మంది గైర్హాజరయ్యారు. శ్రీ జీవనజ్యోతి జూనియర్ కళాశాలలో 31 మందికి 26 మంది హాజరు కాగా ఐదుగురు గైర్హాజరయ్యారు.సాహితి జూనియర్ కళాశాలలో 19 మందికి గాను18 మంది హాజరై, ఒక్కరు గైర్హాజరయ్యారు. గురువారం నాడు ఇంటర్మీడియట్ పరీక్షల లో 15 రోజుకుడా 14 మంది గైర్హాజరు అయ్యారు. ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల్లో భాగంగా 15 వరోజు గురువారంనాడు మొదటి సంవత్సరం విద్యార్థులకు పరీక్ష నిర్వహించబడింది. వాణిజ్య శాస్త్రం -1(న్యూ ), వాణిజ్య శాస్త్రం -



1(ఓల్డ్) లు నిర్వహించబడ్డాయి. పరీక్ష కేంద్రాల్లో కస్టోడియన్ వి. పూర్ణ చంద్రుడు తనిఖీ నిర్వహించారు. పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్లు ఎం. మురళీకృష్ణ,ఎ.అల్లూరయ్య,ఆర్. శిరీష కుమారి హాజరు వివరాలను తెలిపారు. పట్టణములోని మూడు పరీక్ష కేంద్రాలకు 81మంది హాజరవ్వాల్సి ఉండగా 67 మంది హాజరు కాగా 14 మంది గైర్హాజరయ్యారు. కేంద్రాల వారీగా వివరాలిలా ఉన్నాయి. శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలో 20 మందికి 16 మంది హాజరు కాగా నలుగురు గైర్హాజరయ్యారు. జీవనజ్యోతి జూనియర్ కళాశాలలో 25 మందికి 21 మంది హాజరు కాగా నలుగురు గైర్హాజరయ్యారు.సాహితి జూనియర్ కళాశాలలో 36 మందికి గాను 30 మంది హాజరై, ఆరుగురు గైర్హాజరయ్యారు.

# మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు ఆర్ డి రామకృష్ణకు పరామర్శ



బిజెపి నాయకులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ప్రముఖ సామాజిక వర్గ ముఖ్య నాయకులు మున్సిపల్ ఉపాధ్యక్షులు ఆర్ డి రామకృష్ణ ఇటీవల గుండెకు సెర్జరీ చేసుకున్న విషయం తెలుసుకొని పట్టణ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు అప్పి శెట్టి ఉదయ్ శంకర్ ఆయన స్వగృహం లో కలసి ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని త్వరగా కోలుకొని ప్రజా జీవితము లోకి రావాలని ఆకాంక్ష తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ అబద్ధపు మాటలతో అధికారంలోకి వచ్చింది

### గిద్దలూరు లో ఘనంగా వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవం..



**గిద్దలూరు,పెన్ పవర్ మార్చి 12**

వైఎస్ఆర్సిపి ఆవిర్భావానికి 16 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా గిద్దలూరు వైఎస్ఆర్సిపి ఇన్‌చార్జ్ కుందూరు నాగార్జున రెడ్డి గురువారం గిద్దలూరులో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. పార్టీ 17వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ కార్యకర్తలతో సమావేశమై ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ

### కుందూరు నాగార్జున రెడ్డి విమర్శ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, రైతుల అభ్యున్నతి లక్ష్యంగా వైఎస్ఆర్సిపి పార్టీ ఏర్పడిందని తెలిపారు. పార్టీ స్థాపన నుండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజా సమస్యలను పట్టించుకోకుండా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల వల్ల పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు లబ్ధి పొందారని గుర్తుచేశారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం వైఎస్ఆర్సిపి పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, నాయకులతో కలిసి కార్యకర్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొమరోలు పిహెచ్సిలో 13 మంది బాలికలకు హెచ్ పి వి వ్యాక్సినేషన్.

### సర్వైకల్ క్యాన్సర్ సుఖకుండా ముందు జాగ్రత్తగా వ్యాక్సినేషన్.





**కొమరోలు పెన్ పవర్ మార్చి 12**

భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వారం ద్వారా క్యాన్సర్ సోకుండా ఉండేందుకు వీలుగా ముందు జాగ్రత్త చర్యలుగా 14 సంవత్సరాలు నిండిన బాలికలకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ చేసే కార్యక్రమం చేపట్టామని కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని వి శాంతి తెలిపారు. కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించిన వ్యాక్సినేషన్ కార్యక్రమానికి వైద్యాధికారిని వీ.శాంతి అధ్యక్షత వహించగా, ఎంపీపీ అమూల్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా పలు పాఠశాలల నుంచి తరలివచ్చిన విద్యార్థుల వివరాలను ముందుగా ఆన్లైన్ లో నమోదు కార్యక్రమం చేపట్టారు. అనంతరం 13 మంది బాలికలకు వైద్యాధికారిణి శాంతి పర్యవేక్షణలో హెచ్పివి వ్యాక్సినేషన్ చేశారు .14 సంవత్సరాలు నిండిన బాలికలందరూ తప్పనిసరిగా హెచ్పివి వ్యాక్సినేషన్ చేయించుకోవాలని, అందుకోసం కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి సోమ, మంగళ, గురు, శుక్రవారం లో వ్యాక్సినేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె తెలిపారు .ఆ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ లు ఆవులయ్య ,సౌజన్య, ఏఎన్ఎంలు ,ఆశా కార్యకర్తలు, కొమరోలు పిహెచ్సి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ నివారణ వ్యాక్సినేషన్ ప్రారంభించిన డాక్టర్ ఇమాంస

**పొదిలి, పెన్ పవర్, మార్చి 12**

మండలంలోని ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్ నివారణ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సార్ ప్రారంభించారు. గురువారం నాడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన చైర్మన్ డాక్టర్ ఇమాంస మాట్లాడుతూ 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల లోపు వయస్సు గల ఆడపిల్లలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ వ్యాక్సినేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని విధాలా సురక్షితమైన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని అర్హులైన ఆడపిల్లలందరూ సద్వినియోగపరుచుకోవాలని ఇమాంస కోరారు. ఉప్పలపాడు, పొదిలి ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు ఎం సుగుణ కుమార్, పి శరత్ చంద్ర లు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అర్హులైన బాలికలకు వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. వైద్యుల పర్యవేక్షణలో జరిగే ఈ వ్యాక్సిన్ కార్యక్రమం అన్ని విధాల సురక్షితమైనదని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### అక్కలరెడ్డిపల్లి గ్రామంలో

# అగ్ని ప్రమాదం

**గిద్దలూరు, పెన్ పవర్ మార్చి 12**

గిద్దలూరు మండలం అక్కలరెడ్డిపల్లి గ్రామంలో గురువారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో ఇంటి వద్ద ఉన్న పూరీల్లు పూర్తిగా దగ్ధమైంది సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికే పూరీల్లు మంటలకు ఆహుతైంది. ఈ ఘటనలో సుమారు రు 50,000 నష్టం వాటిల్లిందని ఇంటి యజమాని పుల్లమ్మ వాపోయింది.

# ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ప్రవీణ్ కుమార్ రెడ్డి నివాళులు అర్పించారు.

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 12**

గిద్దలూరు పట్టణంలో వైసిపి నాయకులు ఏపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 16వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . నాయకులు కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి, రాచర్ల గేట్ సెంటర్ లోని దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ప్రవీణ్ కుమార్ రెడ్డి నివాళులు అర్పించారు. అంతకుముందు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా స్థాపించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలు, సిద్ధాంతాలు ప్రతి కార్యకర్త గుండెల్లో పెట్టుకుని ప్రజాసేవకు అంకితం కావాలన్నారు. 2011 మార్చి12 న స్థాపించిన వైఎస్సార్ సీపీ అతితక్కువ కాలం లొనే ప్రజావిస్వాసం పొందిదన్నారు పార్టీ పట్ల ఉన్న విశ్వాసన్ని మరింత పార్టీని బలోపేతం చేసే విధంగా గ్రామస్థాయిలో కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంది వారిసమస్యల పరస్కారానికి కృషి చేయాలన్నారు. మనం అధికారంలో ఉన్నసమయాలో రైతులు, వృద్దులు , విద్యార్థులు, పేద , బడుగులకు కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. ప్రజాసంక్షేమం, సామాజిక న్యాయం వైఎస్సార్ సీపీ లక్ష్యం అన్నారు. తిరిగి గిద్దలూరు నియోజకవర్గం లో పార్టీ కి పూర్వవైభవం తెచ్చేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాయని పిలుపునిచ్చారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి ప్రజలకు ఎంతో మేలు చేశారని పేర్కొన్నారు. పేద బడుగు వర్గాల సంక్షేమమే వైకాపా లక్ష్యం అన్నారు. భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అర్ధవీడు మాజీ ఎంపీపీ గోటికే రాజేశ్వర్ రెడ్డి,వెల్లుపల్లి సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి,పోతిరెడ్డి శంకర్ రెడ్డి,రాచర్ల మండల వైసీపీ మాజీ కన్వీనర్ జాఫ్రుల్లా ఖాన్,ఆకవీడు మాజీ సర్పంచ్ సూర పాండురంగారెడ్డి,ముడియం వెంకటరామిరెడ్డి, పి రంగారెడ్డి,మూల కృష్ణారెడ్డి,ఈ.వెంకటరామిరెడ్డి,పిడతల సుబ్బారెడ్డి, నాగయ్య,నారాయణరెడ్డి, రంగస్వామి రెడ్డి,పీరయ్య,రామరాజు, నాగేంద్ర మరియు స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో రంజాన్ పండగ కోసం ముస్తాబవుతున్న ఈద్గా ప్రాంతం



**పొదిలి, పెన్ పవర్, మార్చి 12**

ముస్లింలకు అతి ముఖ్యమైన రంజాన్ పండగ కోసం స్థానిక ఈద్గా ప్రాంతం ముస్తాబవుతుం ది. రంజాన్ పండుగ రోజు పట్టణంలోని ముస్లింలు ఇక్కడి ఈద్గా ప్రాంతానికి చేరుకొని సామూహిక ప్రార్ధనలు చేయడం ఆనవాయితీ. కాగా ఈసారి పండుగ కోసం ఈద్గా ప్రాంతంలో పారిశుద్ధపు పనులు చేపట్టారు. ప్రార్థనల కోసం వచ్చే ముస్లింల కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అన్ని చర్యలు చేపట్టారు. ముస్లిం నాయకులు మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, షేక్ రసూల్ మహమ్మద్, ఎస్ అల్లా బకాష్ తదితరులు పర్యవేక్షిస్తూ, ఈద్గా ప్రాంతాన్ని ప్రార్థనల కు అనుగుణంగా తీర్చి దిద్దుతున్నారు.

## ఎస్టీ కాలనీలో వీధి దీపాల సమస్యను పరిష్కరించాలి



**సి.ఎస్.పురం, పెన్ పవర్ మార్చి 12**

మండల కేంద్రంలోని సి.ఎస్.పురం పంచాయతీ పరిధిలో గల దర్శితిమ్మక్కపల్లి గ్రామం ఎస్ టి కాలనీ లో వీధి దీపాలు వెలగక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం జిల్లా నాయకులు యు. వెంకటేశ్వర్లుకు గురువారం గ్రామానికి చెందిన సిపిఎం కార్యకర్తలు పుల్లయ్య, నరసింహులు, రాంబాబు, అంకయ్యలు ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీ కాలనీలో స్తంభాలకు విద్యుత్ దీపాలు వెలగడం లేదని, దీంతో రాత్రి సమయంలో కాలనీవాసులు బయటకు వెళ్లడానికి భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు రాత్రి వేళల్లో రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమస్యనుపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేటట్లు కృషి చేయాలని వెంకటేశ్వర్లుకు తెలిపారు.

## పొదిలిలో మానవత స్వచ్ఛంద సంస్థ చలివేంద్రం ఏర్పాటు

**పొదిలి, పెన్ పవర్, మార్చి 12**

పొదిలిలో మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు జరిగింది. గురువారం నాడు పట్టణంలోని విశ్వనాధపురం సెంటర్ లో గల ముల్లా సెల్ షాప్ ఎదురుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రారంభ సందర్భంగా సెల్ షాప్ అధినేత ముల్లా జాకీర్ ప్రజలకు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. జాకీర్ అందించిన సహాయ సహకారాల పట్ల మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులతోపాటు పలువురు ప్రత్యేకంగా అభినందించారు.



## కొమరోలు లో ఘనంగా వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కొమరోలు పెన్ పవర్ మార్చి 12**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం కొమరోలు లోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు .వైఎస్ఆర్సిపి 16వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కొమరోలు లోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో గిద్దలూరు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి సూచనల మేరకు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కొమరోలు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మేరిగ రవికుమార్ అధ్యక్షత వహించగా, కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు ,మండల సీనియర్ వైసీపీ నాయకులు నాదెళ్ల వెంగయ్య చౌదరి, కొమరోలు మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, ఎంపీటీసీలు ఎస్ఎం సుభాని, ఎన్ తిరుపతి రాజు ,సారే సుజాత, ,జిల్లా వైఎస్ఆర్సిపి ప్రచార కమిటీ సమన్వయకర్త చెదుళ్ళ వెంకటరమణారెడ్డి, గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగం అధ్యక్షులు బంగారు విశ్వరూపం ,మహిళా విభాగం సమన్వయకర్త బండారి శిరీష, బీసీ విభాగం సమన్వయకర్త సారే జనార్దన్ నాయుడు, డాక్టర్ల విభాగం సమన్వయకర్త గోల్కొండ అబ్దుల్ సుబాన్ ,పుల్లారెడ్డిపల్లి సర్పంచ్ వైజా నారాయణ రెడ్డి, నల్లగుంట్ల సర్పంచ్ గుడిపాటి ప్రదీప్, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు .అనంతరం జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు మాట్లాడుతూ అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అకాల మరణం తరువాత రాష్ట్రంలో ,కాంగ్రెస్ పార్టీలో ఏర్పడిన పరిణామాలు, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తీసుకున్న తప్పుడు విధానాలు, ఏకపక్ష నిర్ణయాలు, అహంకారపూరిత ఆదేశాల వల్ల పార్లమెంట్ సభ్యులుగా ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర మనస్తాపం చెంది,శాసన సభ్యురాలుగా ఉన్న తమ తల్లి వై ఎస్ విజయమ్మ తో పాటు కాంగ్రెస్ పార్టీ నుంచి బయటికి రావలసిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు, వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణాన్ని జీర్ణించుకోలేక తీవ్రంగా మనస్థాపం చెంది దాదాపు 600 మంది కార్యకర్తలు వైయస్ అభిమానులు అసువులు బాసారని తెలిపారు. వారందరికీ ఇచ్చిన మాట ప్రకారం బాధితుల కుటుంబాలకు ఓదార్పు కల్పించేందుకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఓదార్పు యాత్ర చేపట్టడం ,అనంతరం 2011 మార్చి 12వ తేదీన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించడం జరిగిందని ఆయన వివరించారు .వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా ఉండి చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ రెండు రాష్ట్రాల ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేయించుకున్నాయని . ఇప్పటికీ తెలుగు రాష్ట్రాల ప్రజలు వైఎస్ రాజశేఖర్ రెడ్డిని మర్చిపోలేక తమ గుండెల్లో దాచుకొని ఆరాధిస్తున్నారని ఆయన తెలిపారు. అలాగే 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో అఖండ విజయం సాధించి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి తమ తండ్రి బాటలో నడుస్తూ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి తమదైన శైలిలో కృషి చేశారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కులం, మతం ,వర్గం, ప్రాంతం ,పార్టీల తారతమ్య భేదాలను చూడక అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి ఆదర్శ ముఖ్యమంత్రిగా పేరు ప్రఖ్యాతలు గడించారని తెలిపారు. అందువల్ల నేటి కూటమి ప్రభుత్వ పాలన వల్ల విసుకు చెందిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకొని సువర్ణ ,ఆదర్శవంతమైన పాలన పొందేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో వైసీపీ నేతలు గుడిపాటి ప్రసాద్ ,గోల్కొండ చాంద్ బాషా ,అబ్దుల్ సుభాన్, గోల్కొండ బ్రదర్స్ ,నల్లగుంట్ల గ్రామానికి చెందిన కందుల సింగర రెడ్డి, సర్వేరెడ్డిపల్లె గ్రామానికి చెందిన ఉల్లాపు రామచంద్రుడు ,కొమరోలు పట్టణానికి చెందిన నేపాలి ఖాజావలి, ముత్తరాసు పల్లి గ్రామానికి చెందిన వెంకటేష్, మండల వైసిపి సోషల్ మీడియా ప్రతినిధులు అవినాష్ ,పవన్ కళ్యాణ్, తోపాటు మండల నలుమూల గ్రామం నుంచి తరలివచ్చిన వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలు రైతులకు భరోసా -మన్నేపల్లి శ్రీనివాసులు

**సి.ఎస్.పురం, పెన్ పవర్ మార్చి 12**



రైతు కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి కల్పిస్తూ వారి ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని మాజీ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు తెలిపారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.4,000లు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం కింద రూ.2,000లు లబ్ధిదారుల ఖాతాల్లోకి ఈ నెల 13న జమ చేస్తారని అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని అన్నారు దేశవ్యాప్తంగా రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అలాగే రాష్ట్రంలో రైతులకు మరింత మేలు చేసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ అస్సాం రాష్ట్రంలోని గౌహతి నుంచి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృష్ణా జిల్లా గన్నవరం నుంచి రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నట్లు తెలిపారు. రైతులందరూ ఈ కార్యక్రమాన్ని టెలివిజన్ ద్వారా వీక్షించి ప్రభుత్వాలు అందిస్తున్న పథకాల గురించి అవగాహన పొందాలని సూచించారు. సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు రైతుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు రైతుల ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం ఆశాభావం వ్యక్తం చేశారు.

## వైయస్సార్సీపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ముత్యాల నారాయణరెడ్డి





**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 12**

వైఎస్ఆర్సిపి 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలదండ వేసి ఘన నివాళులర్పించారు అనంతరం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు ఈ సందర్భంగా ఆయనను శాలువా తో సత్కరించి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## పొదిలిలో ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, మార్చి 12**

పొదిలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ సెంటర్లలో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, ముల్లా షాకీర్, ఎస్ రబ్బాని, సయ్యద్ ఫిరోజ్, దోర్నాల వరలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న విజయలక్ష్మి కుటుంబం



**పొదిలి, పెన్ పవర్, మార్చి 12**

తిరుమలలోని వెంకటేశ్వర స్వామిని రాష్ట్ర బిజెపి నాయకురాలు, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత్రి బెల్లంకొండ విజయలక్ష్మి కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. గురువారం నాడు వెంకటేశ్వరుని దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ విజయలక్ష్మి, భర్త డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, సోదరుడు మద్దులూరి శ్రీనివాసులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పొదిలి, పెన్ పవర్, మార్చి 12**

పొదిలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం నాడు పట్టణంలోని వివిధ సెంటర్లలో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, ముల్లా షాకీర్, ఎస్ రబ్బాని, ఎస్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే అన్న దాత సుఖీభవ

### పి ఎమ్ కిసాన్ 3విడత విడుదల

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైలడుగు బాలయ్య వ్యవసాయ మార్కెట్



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 12**

కమిటీ, గిద్దలూరు మార్కెట్ కమిటీ భవన సముదాయ ఆవరణలో అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ 3 వ వి డత విడుదల కార్య క్రమం ఘనంగా నిర్వ హించనున్నట్లు మా ర్కెట్ కమిటీ చైర్మన్ బైలడుగు బాలయ్య తెలిపారు. ఈ కార్య క్రమానికి గిద్దలూరు శాసన సభ్యులు, ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొననున్నారు. గిద్దలూరు నియోజకవర్గం లో 3 వ విడత అన్నదాత సుఖీభవ పథకం లో 37649 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.4000/- చొప్పున మొత్తం 15.06 కోట్ల రూపాయలు, పీఎం కిసాన్ పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ. 2000/- చొప్పున మొత్తం రూ. 6.65కోట్ల రూపాయలు జమకానున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమానికి రైతులు , కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరై సభను జయప్రదం చేయాలన్నారు.

## ప్రజలకోసం వైస్సార్సీపీ ఆవిర్భావం



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 12**

అవస్థలో ఉన్న వ్యవస్థను మార్చేందుకు దగాపడిన ప్రజలకు మంచి పరిపాలన అందించేందుకు ప్రజలకోసం వైస్సార్సీపీ ఆవిర్భావం జరిగిందని, వైసీపీ జెండా ప్రజలకు అండగా నిలిచిందని జిల్లా వైస్సార్సీపీ ఉపాధ్యక్షులు ఒంగోలు మూర్తిరెడ్డి అన్నారు. సోమవారం వైస్సార్సీపీ 16 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు. వైస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా ఒంగోలు మూర్తిరెడ్డి మాట్లాడుతూ వైస్సార్ ఆశయ సాధన కోసం పార్టీని స్థాపించి రాజన్న రాజ్యం రావాలంటూ ప్రజలకోసం జగనన్న నిరంతరం కుట్ర శక్తులతో పోరాటం చేసాడని, ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడానికి అన్నారు. జగనన్న పాలనలో అభివృద్ధి జరిగి ప్రజలు సంతోషంతో వున్నారని నేడు కూటమి పాలనలో అవస్థలు పడుతున్నారని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు ఏకుల ముసలారెడ్డి మాట్లాడుతు జగనన్న అధికారంలోకి వచ్చేందుకు ఏ పార్టీలతో పొత్తులు పెట్టుకోలేదని, కాంగ్రెస్ టీడీపీల కుట్రలను త్రిప్పికొట్టి జనం కోసమే పార్టీ జెండా తన అజెండా రూపొందించాడని అన్నారు. అధికారంలో ఉన్న లేకున్నా రాష్ట్ర ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు జగనన్న వెంటే వున్నారని అన్నారు.అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కందూరి కాశీ విశ్వానాద్, జడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్,వేంకటేశ్వర రెడ్డి యస్వి రమేష్,సింగా ప్రసాద్ పల్లే సరళ కుమారి, ఆర్, అరుణ బాయ్, సయ్యద్ జబివుల్లా, మహమ్మద్ ఖాసీం, షేక్ మునాఫ్, రాములు నాయక్, యక్కలి రాంబాబు, మేకల వెంకటేశ్వరు తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎస్.పురం, డి జి పేట లో వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సి.ఎస్.పురం, పెన్ పవర్ మార్చి 12**

మండలంలోని సి ఎస్ పురం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మరియు డి జి పేట లో వైఎస్ఆర్సిపి పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు, మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు పాలుగుళ్ళ మల్లికార్జున రెడ్డి సూచనలతో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. "జోహార్ వైయస్సార్" నినాదాలతో కార్యకర్తలు కార్యాలయం పరిసరాలను మార్మోగించారు. అనంతరం డి జి పేట బస్టాండులోని వైయస్సార్ విగ్రహం వద్ద చెవుల మాధవరాజు ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, వైయస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి 2011 మార్చి 11న వైఎస్సార్సీపీ పార్టీని స్థాపించారని తెలిపారు. తక్కువ కాలంలోనే పార్టీ ప్రజల విశ్వాసాన్ని సంపాదించి 2019లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు.



ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన తరువాత రైతులు, వృద్ధులు, మహిళలు, విద్యార్థులు మరియు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశారని నాయకులు కొనియాడారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలు సిద్ధాంతాలను జగన్ మోహన్ రెడ్డి సమర్థవంతంగా నిర్వహిస్తూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని అన్నారు పార్టీ సిద్ధాంతాలను ప్రతి కార్యకర్త ప్రజల మధ్యకు తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ



స్థాపన లక్ష్యాలను స్మరించుకున్నారు ప్రజాసేవ ధ్యేయంగా పార్టీ ముందుకు సాగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ టియుసి జిల్లా అధ్యక్షులు మితికాల గురవయ్య, జిల్లా వైసిపి విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ షేక్ గౌస్, మాజీ మండల అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతిరెడ్డి మన్నేపల్లి పెద్దన్న, దేవరాజు, బత్తుల పెద్ద మాలకొండయ్య, వాడ లక్ష్మిరెడ్డి, మురార్జీ , అటేలయ్య, భాగ్యరాజు, జోసఫ్ మరియు వైఎస్ఆర్సిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

# వికసితభారత్ జి రామ్ జి పథకంపై విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు



**కొమరోలు పెన్ పవర్ మార్చి 12**

కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన వికసితభారత్ జి రాంజీ పథకం పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు వీలుగా గురువారం కొమరోలు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు .కొమరోలు ఎంపీడీ వో రమేష్ బాబు పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమానికి ఏపీవో మహాలక్ష్మి అధ్యక్షత వహించగా ,కొమరోలు విద్యాశాఖ అధికారి 2 బొర్రా వెంకటరత్నం ,ఎంపీపీ అమూల్య ,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివనాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఆ సందర్భంగా ఆరవ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న వివిధ పాఠశాలల విద్యార్థులు వ్యాసరచన చిత్రలేఖనం పోటీలకు హాజరయ్యారు.పోటీల అనంతరం న్యాయ నిర్ణీతలు విజేతలను ప్రకటించారు.విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందించి అభినందించారు. ఎంఈఓ



వెంకటరత్నం మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని ,తద్వారా తల్లిదండ్రులకు ,గ్రామాలలో ఉంటున్న ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. గతంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అనే పేరు ఉండేదని ,అయితే కేంద్ర ప్రభుత్వం ఆ పథకంలో పలు మార్పులు చేసి పథకం పేరును జి ఆర్ జి రామ్ పథకం గా మార్పు చేశారని ఆయన వివరించారు. ఆ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్, పలు పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవం



**పుల్లల చెరువు పెన్ పవర్ మార్చి 12**

వైయస్సార్సీపి ఆవిర్భావ దినోత్సవాన్ని పుల్లల చెరువు మండల కేంద్రంలో మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మండల కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించి నాయకులు, కార్యకర్తలు నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మిఠాయిలు పంచుకొని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్టీ స్థాపక అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలు, సిద్ధాంతాలను ప్రతి కార్యకర్త గుండెల్లో పెట్టుకుని ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు.2011 మార్చి 12న స్థాపించబడిన వైఎస్ఆర్సిపి తక్కువ కాలంలోనే ప్రజల విశ్వాసాన్ని సంపాదించి రాష్ట్ర రాజకీయాల్లో బలమైన శక్తిగా ఎదిగిందన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పార్టీ ఎల్లప్పుడూ ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు.వైస్ ఎంపీపీ లింగంగుంట్ల రాములు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, సామాజిక



న్యాయం సాధనే వైఎస్ఆర్సిపి పార్టీ ముఖ్య లక్ష్యమని తెలిపారు. పార్టీ అధికారంలో ఉన్న సమయంలో రైతులు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడిందని చెప్పారు.గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యకర్తలకు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తుందని, పార్టీ బలోపేతానికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే విధంగా గ్రామ స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాగ్యనాయక్, వైఎస్ఆర్సిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొర్లకుంట జానకి రఘు, నాయుడుపాలెం సర్పంచ్ కోటిరెడ్డి, మల్లపాలెం సర్పంచి రమణారెడ్డి, యూత్ లీడర్ కంచర్ల దినేష్, మండల నాయకులు సుబ్బారెడ్డి, కంచర్ల కొండలు, చిరదల అశోక్, ఖాసీం వలి, నాసర రెడ్డి, చరణ్ రెడ్డి, వాసు, షర్మిలతో పాటు గ్రామ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రైలు కూత వినిపించేదెప్పుడు?

## కనిగిరి-హైదరాబాద్ డెమోకోసంఎదురుచూపు -ప్రజాప్రతినిధులు ఒత్తిడి తెస్తేనే మార్గం సుగమం

**ఒంగోలు, పెన్ పవర్ మార్చి 12**

మార్కాపురం జిల్లాను బయట ప్రాంతాలతో అనుసంధానం చేయడంలో నడికూడి-శ్రీకాళహస్తి రైల్వేలైను ఎంతో కీలకం. దశాబ్దాల కల గత జనవరితో సాకారమైంది. రైలు మార్గం నిర్మాణం పూర్తయి ట్రయల్ రన్ కూడా విజయవంతమైంది. ఇక నుంచి రైలు ప్రయాణం సాగించవచ్చుననే ఆశ ఇక్కడివారిలో బలంగా ఉంది. ప్రజా ప్రతినిధులు కాస్త చొరవ చూపితే రైళ్లు పరుగులు పెట్టనున్నాయి. నడికూడి-శ్రీకాళహిస్తి రైలు మార్గంలో పొరుగునున్న పల్నాడు జిల్లాలోని గుండ్లకమ్మ అనంతరం జిల్లా పరిధిలో 80 కిలోమీటర్ల మేర లైను నిర్మాణం సాగింది. దీని పరిధిలో రైల్వే స్టేషన్ల నిర్మాణం కూడా పూర్తయింది. దీంతో కనిగిరి వరకు రైలును ప్రయోగాత్మకంగా పరుగులు పెట్టించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలోని కురిచేడు మండలం దేకనకొండ నుంచి ప్రారంభమై దర్శి, రాజాంపల్లి, మల్లవరం, పొదిలి తదితర రైల్వేస్టేషన్ల మీదుగా కనిగిరి చేరుకుంది. తొలిసారి రైలు ఇక్కడికి రావడంతో ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో పాటు ప్రజలు పెద్దఎత్తున రైల్వేస్టేషన్‌కు వెళ్లి స్వాగతం పలికారు. ఏళ్లుగా ఎదురుచూస్తున్న తమకు రైలు బండి రాకతో ఎంతో సంతోషంగా ఉందని ప్రజలు భావోద్వేగానికి లోనయ్యారు. సాధ్యమైనంత త్వరగా రైళ్లు పరుగులు పెడతాయని భావించిన వారికి రైళ్ల రాకపోకలు సాగించకపోవడంపై నిట్టూరుస్తున్నారు. గుండ్లకమ్మ దాటిన అనంతరం సింగిల్ లైన్ కావడం, విద్యుద్దీకరణ పనులు చేయకపోవడంతో డీజిల్‌తో నడిచే డెమో రైలు నడిపించాల్సి ఉంది. డెమో రైలు అందుబాటులో లేవని అధికారులు చెబుతున్నారు. ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని కనీసం ఒక రైలైనా కనిగిరి వరకు వచ్చేలా చూడాలని కోరుతున్నారు.

**వచ్చే ఏడాదికి పామూరు వరకు...:** కనిగిరి అనంతరం 31 కిలోమీటర్ల మేర జిల్లా పరిధిలో పామూరు వరకు నిర్మాణం సాగించాల్సి ఉంది. రైతులకు ఇవ్వాల్సిన పరిహారం రూ.6.2 కోట్లు ప్రభుత్వం ఇప్పటికే మంజూరు చేసింది. సాంకేతిక సమస్యలతో పరిహారం రైతులకు అందలేదు. మధ్యలో 3.75 కిలోమీటర్ల మేర స్థలం సేకరణలో ఆటంకాలు ఏర్పడ్డాయి. ఇవన్నీ స్థానిక ఎమ్మెల్యే ఉగ్ర జోక్యంతో చక్కదిద్దారు. ఇప్పటికే గుత్తేదారు రైలు మార్గం నిర్మాణానికి అన్ని ఏర్పాట్లు చేసుకోవడంతో చురుగ్గా సాగనుంది.

## రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 20 మంది బాలికలకు హెచ్పివి వ్యాక్సినేషన్





**కొమరోలు పెన్ పవర్ మార్చి 12**

కొమరోలు మండలం రాజుపాలెం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించిన హెచ్పివి వ్యాక్సినేషన్ కార్యక్రమంలో 20 మంది బాలికలకు వ్యాక్సినేషన్ చేసినట్లుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని షేక్ మీర్జా హసీనారా తెలిపారు. 14 సంవత్సరాలు నిండిన బాలికలకు భవిష్యత్తులో గర్భాశయ ముఖ ద్వారం ద్వారా క్యాన్సర్ వ్యాధి సుఖకుండా ఉండేందుకు వీలుగా వైద్య ఆరోగ్యశాఖ హెచ్పీవీ వ్యాక్సిన్ సరఫరా చేసిందని ఆమె తెలిపారు. 14 సంవత్సరాలు నిండిన 15 బాలికలందరూ తప్పనిసరిగా హెచ్పివి వ్యాక్సిన్ వేయించుకోవాలని ఆమె తెలిపారు. హెచ్పీవీ వ్యాక్సిన్ వలన కలిగే ప్రయోజనాలపై బాలికలకు, వైద్యారోగ్య శాఖ సిబ్బందికి ఆమె అవగాహన కల్పించారు. ఆ సందర్భంగా 20 మంది బాలికలకు హెచ్పీవీ వ్యాక్సినేషన్ చేశారు. ఆ కార్యక్రమంలో రాజుపాలెం పి.హెచ్.సి ఫార్మసిస్ట్ బాల రంగయ్య, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యలూరివారిపల్లిలో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు



**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 12**

మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామంలో గురువారం వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా వైఎస్ఆర్ సీపీ ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి సూచనల మేరకు గ్రామంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులు, పేదల సంక్షేమం కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ ప్రజల మన్ననలు పొందుతున్నాయని పేర్కొన్నారు. ఆయన ప్రజా సేవలు, అభివృద్ధి పట్ల చూపిన కట్టుబాటు నాయకులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.

# ఈ సారి వారసులకు షాక్ తప్పదా

**తిరుపతి, మార్చి 12, పెన్ పవర్:**
2024లో ఘోర పరాజయం. ఆల్‌మోస్ట్ వైసీపీ శూన్యం నుంచి తిరిగి బౌన్స్ బ్యాక్ కావాల్సి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రయోగాలు చేసే పరిస్థితి లేదంటున్నారట వైసీపీ అధినేత జగన్. నియోజకవర్గాలపై పట్టున్న నేతలు..రాజకీయంగా అనుభవం ఉన్న లీడర్లు, కుల బలం ఉన్న నేతలకే మళ్లీ టికెట్ ఇచ్చే యోచనలో ఉన్నారట. కానీ చాలామంది నేతలు..వయోభారమనో..తాము యాక్టీవ్‌గా ఉన్నప్పుడే వారసులను రాజకీయాల్లోకి తేవాలని ఆశపడుతున్నారట. అందుకే తమ కొడుకు, కూతురుకు టికెట్ కావాలని ఇప్పటినుంచే అర్జీలు పెట్టుకున్నారట. ఇలా వైసీపీలో చాలామంది లీడర్ల వారసులు రాబోయే ఎన్నికల్లో పోటీకి సిద్ధపడుతున్నారట. 2024లోనే టికెట్ ఆశించిగా కొందరికి తప్ప..మిగతా చోట్ల తండ్రులనే రంగంలోకి దించారు. కొన్ని చోట్ల అధినాయకత్వాన్ని మెప్పించి ఒప్పించి కొందరు లీడర్లు తమ వారసులకు టికెట్లు ఇప్పించుకున్నా పరాభావం తప్పలేదు. దాంతో వైసీపీ హైకమాండ్ ఆలోచనలు మారాయని అంటున్నారు. ఈసారి ఎన్నికలు 2024 కంటే ఎంతో ప్రతిష్టాత్మకమైనవి అని వైసీపీ పెద్దలు భావిస్తున్నారట. దాంతో వారసులకు నో చాన్స్ అన్న చర్చ అయితే ఫ్యాన్ పార్టీలో జోరుగా సాగుతోందని చెబుతున్నారు. గత ఎన్నికల్లో తిరుపతి నుంచి భూమన కరుణాకర్‌రెడ్డి తనయుడు భూమన అభినయ్ రెడ్డి పోటీ చేసి ఓడిపోయారు. అలాగే చంద్రగిరి నుంచి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, మచిలీపట్నం నుంచి పేర్ని కిట్టూ పోటీ చేసినా గెలవలేకపోయారు. దాంతో ఈసారి వీరి ప్లేస్ లో తండ్రులనే పోటీకి రెడీ కావాలని వైసీపీ హైకమాండ్ సూచించిందని అంటున్నారు. ఈ క్రమంలోనే తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి తిరిగి యాక్టివ్ అయ్యారని చర్చించుకుంటున్నారు. భూమన పార్టీ నేతలతో కూడా ఎక్కువగా సమావేశాలు జరుపుతున్నారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని కూడా సంకేతాలు ఇస్తున్నారట. తన కుమారుడికి రాజకీయంగా ఎంతో భవిష్యత్తు ఉందని వైసీపీకి రాబోయే ఎన్నికలు కీలకం కావడంతో తానే పోటీకి సిద్ధమవుతున్నానని చెబుతున్నారట. ఇక మాజీ మంత్రి పేర్ని నాని అయితే మచిలీపట్నంలో తన కుమారుడినే పోటీకి పెట్టాలని చూస్తున్నారట. చెవిరెడ్డి భాస్కరరెడ్డి అదే ఆలోచనలో ఉన్నారని..మరోసారి మోహిత్‌రెడ్డినే బరిలోకి దించబోతున్నారట. వీళ్లు ఆల్రెడీ పోటీ చేసి ఓడిన నేతలు. వాళ్లకు టికెట్ ఇచ్చేందుకు వైసీపీ అధిష్టానం సుముఖంగా లేదంటున్నారు. అలాంటిది మరికొందరు నేతలు రాబోయే ఎన్నికల్లో తమ కూతురు, లేదా కొడుకును బరిలోకి దింపాలనుకుంటున్నారు. అయితే కీలక స్థానాలలో తండ్రులే పోటీ పడితే మంచి రిజల్ట్స్ వస్తాయన్నది వైసీపీ హైకమాండ్ ఆలోచనగా చెబుతున్నారు. ఉత్తరాంధ్రలో బొత్స సత్యనారాయణ తన కుమారుడు బొత్స సందీప్‌ను చీపురుపల్లి నుంచి దించాలని అనుకుంటున్నారట. అలాగే మాజీ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి తన కుమార్తెకి టికెట్ కోరబోతున్నారట. శ్రీకాకుళంలో ధర్మాన సోదరులు తమ కుమారులనే పోటీకి దించే యోచనలో ఉన్నారని తెలుస్తోంది. అయితే జగన్ వీరికి గ్రీన్ సిగ్నల్ ఇస్తారా లేదా అన్నది సస్పెన్స్‌గా మారింది. వారసులకు టికెట్ ఇవ్వడం పక్కన పెట్టి..సీనియర్ లీడర్లను ఎంపీలుగా బరిలోకి దించాలనేది జగన్ ఆలోచనగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికే పోటీ చేసి ఓడిన వారసులకు మళ్లీ టికెట్ దక్కేనా? కొత్తగా వారసులకు సీటు ఇచ్చేందుకు జగన్ ఓకే చెప్తారా? అనేది ఇప్పటికైతే తేలని అంశంగా ఉంది. అయితే అధికారంలో ఉన్న టీడీపీ నెమ్మదిగా సీనియర్లను సైడ్ చేస్తూ యంగ్ లీడర్లకు అవకాశాలు ఇస్తుంటే.. వైసీపీ మాత్రం సీనియర్లను వదలకూడదని పట్టుదలగా ఉండటం ఆసక్తికరంగా మారింది.


03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి


## ఆస్పత్రులలో ఏఐ సాయంతో వైద్య సేవలు

**గుంటూరు మార్చి 12, పెన్ పవర్:** ఏపీ ప్రభుత్వం ఏఐ సాయంతో వైద్య సేవల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. 18 ప్రభుత్వాసుపత్రుల్లో సుమారు 40 పరికరాల ద్వారా పైలట్ ప్రాజెక్టు కింద సరికొత్త ఆవిష్కరణల ద్వారా వైద్య సేవల్లో కీలకమైన స్క్రీనింగ్, కన్ఫర్మేషన్ పరీక్షలు చేస్తున్నారు. ఈ మేరకు తక్కువ సమయంలో వ్యాధులు ఖరారు చేయడం, అత్యుత్తమ వైద్యం అందిచొచ్చని చెబుతున్నారు అధికారులు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏఐ సేవల్ని అందుబాటులోకి తీసుకురావాని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా 18 ప్రభుత్వ ఆస్పత్రుల్లో 18 స్టార్టప్ సంస్థలతో కలిసి వైద్య పరీక్షలు, ఇతర సేవల్ని ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఏఐ సేవలతో అతి తక్కువ సమయంలో వ్యాధి నిర్ధారణ, రోగులకు చికిత్స అందించే సమయం కూడా ఆదా అవుతుందంటున్నారు. విశాఖపట్నం, కాకినాడ, విజయవాడ, గుంటూరు, అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రులు.. పార్వతీపురం, రాజానగరం, సిద్ధార్థ మెడికల్ కాలేజీ, సత్తెనపల్లి ప్రాంతీయ ఆసుపత్రి, తెనాలిలోని జిల్లా ఆస్పత్రి, ఇతర చోట్ల పైలట్ ప్రాజెక్టు విధానంలో ఈ సేవల్ని ప్రారంభించారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ ద్వారా వీటి ఫలితాలను విశ్లేషించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు నివేదక ఇస్తామని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. వ్యాధుల్ని ప్రాథమిక పరీక్షలతో గుర్తించి.. తక్కువ సమయంలో మెరుగైన వైద్యసేవలు అందించొచ్చు. డాక్టర్లు, పేషెంట్ల మధ్య సంభాషణ రికార్డు చేస్తారు ఏఐ అప్లికేషన్ల సాయంతో పరీక్షలు చేసి ప్రాథమిక దశలోనే సమస్యల్ని గుర్తిస్తున్నారు. ఆయా ఆస్పత్రుల్లో క్యాన్సర్ గుర్తింపు, క్షయను గుర్తించడానికి, షుగర్, కిడ్నీ, థైరాయిడ్, రక్తపరీక్షలు కూడా ఏఐ ఆధారిత పరికరాలతో చేస్తున్నారు. గుండె సమస్యలు, ఐసీయూలో ఉన్నవారికి బీపీ, పల్స్, టెంపరేచర్, ఆరోగ్య పరిస్థితి పర్యవేక్షణ లాంటి మరికొన్ని చోట్లో అందుబాటులో ఉన్నాయి. ఏఐ సాయంతో ఏపీ ప్రభుత్వం వైద్య సేవల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు మంత్రి సత్యకుమార్. రాష్ట్రంలో ఎంపి క చేసిన 18 ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఒకేసారి 40 పరికరాల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నారు.

విశాఖపట్నంలో 'పింక్ సఖి శారీ వాక్' నిర్వహించారు.. క్యాన్సర్‌పై అవగాహన కలిగించడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ వాక్‌ను రాహుల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు బీచ్ రోడ్డులో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ వాక్‌కు సినీ నటి, లైఫ్ ఎగైన్ సంస్థ వ్యవస్థాపకురాలు గౌతమి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే ఈ అవగాహన ర్యాలీలో నగరానికి చెందిన మహిళలు భారీగా పాల్గొన్నారు.

## ఏపీలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు

**నెల్లూరురు మార్చి 12, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే రోజుల్లో పౌర సేవల్ని త్వరగా అందించేందుకు, సంక్షేమ పథకాల అమలుకు ఫ్యామిలీ కార్డు (ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) విధానం అమలు చేయనున్నారు. అమరావతిలో నిర్వహిస్తున్న కలెక్టర్ల సదస్సులో త్వరలోనే ఫ్యామిలీ కార్డు (స్మార్ట్ కార్డ్) విధానం తీసుకొస్తున్నామన్నారు ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్. ఈ కార్డుతో సంక్షేమ పథకాలను అనుసంధానం చేస్తారని.. ఈ మేరకు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ కార్డుతో సూపర్ సిక్స్ పథకాలను కనెక్ట్ చేస్తామంటున్నారు. అలాగే రాష్ట్రంలో 20 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు అనుసంధానం చేశామన్నారు పీయూష్ కుమార్. ఏపీ ప్రభుత్వం ప్రతి కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఎఫ్‌బీఎంఎస్)ను తీసుకొస్తోంది.. ఫ్యామిలీ స్మార్ట్ కార్డును జారీ చేయాలని నిర్ణయించింది. ఈ కార్డులో 26 అంశాలతో (ఫ్యామిలీ ఐడీ, ఆధార్ నెంబర్, రైస్ కార్డ్ ఐడీ, విద్యార్హతలు, వృత్తి, మొబైల్ నంబర్, చిరునామా, వ్యవసాయ భూమి, అర్బన్–రూరల్ ప్రాపర్టీ వంటి వివరాలు) డేటాబేస్ రూపొందించనున్నారు. ఇప్పటికే 82 శాతం సమాచారం ఉండగా.. ఏప్రిల్ 30 నాటికి 90 శాతం డేటా బేస్ సిద్ధం చేస్తామంటున్నారు. రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి ఫ్యామిలీ కార్డు అందించేలా ప్లాన్ చేశారు అధికారులు. ఈ ఫ్యామిలీ కార్డును క్యూఆర్ కోడ్‌తో రూపొందించనున్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన ఆ కుటుంబానికి సంబంధించిన సమాచారం తెలుస్తుంది.. కుటుంబానికి సంబంధించిన పత్రాలను తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు అంటున్నారు. ఏపీ ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలనలో భాగంగా ఈ ఫ్యామిలీ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించేందుకు, పౌర సేవలు కూడా సులభతరం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొన్ని పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో ఎదురవుతున్న ఇబ్బందులు కూడా ఈ విధానం ద్వారా పరిష్కారం అవుతాయి అంటున్నారు. అంతేకాదు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయ్యేలా ప్లాన్ చేస్తారు. ఈ ఒక్క కార్డు ద్వారానే అన్ని వివరాలూ తెలిసేలా ప్రభుత్వం రూపొందించింది.

## పాదయాత్రకు పక్కా ప్లాన్

**విజయవాడ, మార్చి 12, పెన్ పవర్:** దయాత్రకు గట్టిగానే ప్లాన్ చేస్తున్నారు. గతంలో ఆయన 16 నెలల పాటు పాదయాత్ర చేశారు. ఈసారి మాత్రం 18 నుంచి 20 నెలల సమయం పట్టే అవకాశం ఉంది ఆయన పాదయాత్రకు. అందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రారంభించారు. అయితే ఈ పాదయాత్ర మునుపటి మాదిరిగా కొనసాగే అవకాశం లేదు. ఎందుకంటే పాదయాత్ర అంటేనే ఖర్చుతో కూడుకున్న పని. అందుకే ఈసారి ఒక ప్లాన్ చేస్తున్నారట. ముందుగానే అభ్యర్థులను ప్రకటించాలన్న ఆలోచనతో ఉన్నారట. నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందన్న సమాచారం ఉంది. పాదయాత్ర చేసే సమయానికి పునర్విభజన అనేది ఒక కొలిక్కి రానుంది. తద్వారా పెరిగిన నియోజకవర్గాలతో కలిపి అభ్యర్థులను ప్రకటించనున్నారు జగన్మోహన్ రెడ్డి. తద్వారా పాదయాత్ర బాధ్యతలను వారికి కట్టబెట్టనున్నట్లు తెలుస్తోంది. 2017లో పాదయాత్ర ప్రారంభించారు జగన్మోహన్ రెడ్డి. పార్టీ ప్లీనరీ నిర్వహించి పాదయాత్ర మొదలు పెడుతున్నట్లు ప్రకటన చేశారు. నవరత్నాలు ప్రకటించారు. పనిలో పనిగా వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ను పార్టీ శ్రేణులకు పరిచయం చేశారు. కానీ ఈసారి మాత్రం ఎటువంటి ప్రకటనలు ఉండవని తెలుస్తోంది. నేరుగా పెరిగిన నియోజకవర్గాలతో కలిపి అభ్యర్థులను ప్రకటించి పాదయాత్ర మొదలు పెడతారని తెలుస్తోంది. తద్వారా ముందుగానే టికెట్ల విషయంలో క్లారిటీ ఇస్తే నేతలు బాగా కష్టపడుతారు అనేది ఒక అంచనాగా తెలుస్తోంది. అభ్యర్థులను ముందుగా ప్రకటించడం ద్వారా ఒక ఊపు తేవాలని చూస్తున్నారు. పైగా పాదయాత్రకు ఎటువంటి అడ్డంకులు ఉండకుండా చేయాలని భావిస్తున్నారు. 2023లో లోకేష్ పాదయాత్ర కొనసాగింది. ఆ వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలో ఉంది. లోకేష్ పాదయాత్రకు ఎన్ని అడ్డంకులు సృష్టించాలో అన్ని సృష్టించారు. అడ్డుకునే ప్రయత్నం చేశారు. చివరకు పాదయాత్రలో మైకులను సైతం తీసుకుపోయారు. వాహనాలను సైతం పట్టుకుపోయారు. పోలీసుల రక్షణ లేకుండా పోయింది. చివరకు లోకేష్ పాదయాత్రను మరింత డామేజ్ చేసేందుకు సోషల్ మీడియా సైన్యం కూడా రంగంలోకి దిగింది. ఎవరు టిడిపి నేతలు తెలుసుకోలేని పరిస్థితి అప్పట్లో పాదయాత్ర లో ఉండేది. దానిని తట్టుకొని పాదయాత్రను పూర్తి చేయగలిగారు లోకేష్. ఇప్పుడు కచ్చితంగా ఆ పరిస్థితి జగన్మోహన్ రెడ్డికి సైతం ఉంటుంది. మరి ఆయన తట్టుకొని నిలబడగలరా అన్నది చూడాలి. కళ్ళముందు బలమైన అధికారపక్షం ఉంది. గతంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి విడివిడిగా ఉండేవి. తెలుగుదేశం ప్రభుత్వం సైతం జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర విషయంలో పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. దారి పొడవునా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చెట్లు, విద్యుత్ స్తంభాలు, ప్రభుత్వ ఆస్తులకు పార్టీ రంగులు వేసేసారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రకు గుర్తుగా వైసీపీ రంగులు వీరవిహారం చేశాయి.

# వైసీపీకి జగనే బలం...సర్వం

**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అన్న ఒక ప్రాంతీయ పార్టీ పదిహేనేళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని పదహారవ ఏట అడుగుపెట్టబోతోంది. 2011 మార్చి 12న ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో ఆనాడు వైసీపీ సీనియర్ నేతలు మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావు, తోట గోపాల క్రిష్ణ వంటి వారి సమక్షంలో జగన్ వైసీపీని స్థాపిస్తున్నట్లుగా ఒక కీలక ప్రకటన చేశారు. అలా పుట్టిన వైసీపీ ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని ఈ రోజుకు ఈ స్థితిలో ఉంది. వైసీపీ పుడుతూనే కడప లోక్ సభ పులివెందుల అసెంబ్లీ ఉప ఎన్నికను ఎదుర్కొంది. పార్టీ స్థాపించిన తరువాత కేవలం రెండు నెలలలోనే మేలో జరిగిన ఉప ఎన్నికల్లో జగన్ ఏకంగా ఐదున్నర లక్షల ఓట్ల భారీ తేడాతో ఎంపీగా గెలిచారు. అలాగే పులివెందుల నుంచి వైఎస్ విజయమ్మ కూడా మంచి మెజారిటీతో అసెంబ్లీకి ఎన్నికయ్యారు.



**మినీ కురుక్షేత్రంగా :**
ఆ మరుసటి ఏడాది ఏకంగా 18 అసెంబ్లీ సీట్లకు ఉప ఎన్నికలు జరిగాయి. అలాగే నెల్లూరు ఎంపీ సీటుకు బై పోల్ వచ్చింది. అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో 18కి గానూ 16ని వైసీపీ గెలుచుకుని ఉమ్మడి ఏపీలో సంచలనం రేపింది. అదే విధంగా నెల్లూరు ఎంపీని భారీ మెజారిటీతో గెలిచింది. అలా పార్టీ పెట్టిన ఏడాదిలోనే ఇద్దరు ఎంపీలు 17 మంది ఎమ్మెల్యేలతో ఉమ్మడి ఏపీలో మూడవ అతి పెద్ద పార్టీగా వైసీపీ నిలిచింది. ఇక 2014లో జరిగిన భీకరమైన ఎన్నికల్లో ఏపీలో వైసీపీ 67 ఎమ్మెల్యే సీట్లను 8 ఎంపీ సీట్లను గెలుచుకుంది. అలాగే తెలంగాణ లో ఒక ఎంపీ మూడు ఎమ్మెల్యే సీట్లను గెలుచుకుంది. ఏపీలో 45 శాతం ఓటు షేర్ ని వైసీపీ సాధించడం గొప్ప విశేషంగా రాజకీయ విశ్లేషకులు చెబుతారు.

**అప్రతిహత విజయంతో :**
ఇక 2019లో వైసీపీకి లభించిన విజయం అప్రతిహతమైనదిగా అంతా చెబుతారు. ఒంటరిగా పోటీ చేసిన ఒక పార్టీ 151 సీట్లు దాదాపుగా 50 శాతం ఓటు షేర్ ని సాధించడం 22 ఎంపీ సీట్లను పొందడం అంటే అతి పెద్ద రికార్డుగా చూస్తారు. ఇలా వైసీపీ వరస విజయాలు ప్రతీ ఎన్నికకూ ఓట్ల పరంగా సీట్ల పరంగా ఎదుగుతూ పోయిన తీరు అయితే ఉమ్మడి ఏపీలో విభజన ఏపీలో సైతం సంచలనాలుగానే అంతా చూశారు. అదే తీరున వైసీపీ 2024 ఎన్నికల్లఒ ఘోర పరాభవాన్ని అంతా అదే విధంగా సంభ్రమాశ్చర్యంతో వీక్షించారు. వైసీపీ రాజకీయ చరిత్రలో ఇది అతి పెద్ద కుదుపుగా అంతా చెబుతారు. పీక్స్ కి చేరిన విజయాల నుంచి పాతాళానికి జారిన నేపథ్యం ఇది. అయినా సరే వైసీపీ ఓటు బ్యాంక్ మాత్రం 40 శాతానికి తగ్గకపోవడం అన్నది ఆ పార్టీ అసలైన బలాన్ని సూచిస్తోంది.

**కర్త కర్మ క్రియ :**
ఇక వైసీపీకి కర్త కర్మ క్రియ అన్నీ జగన్ అని వేరేగా చెప్పాల్సింది లేదు, 2009లో కాంగ్రెస్ ఎంపీగా ఉన్న జగన్ తండ్రి మరణాంతరం సొంత రాజకీయ పార్టీ పెట్టి ఒంటరి బాటనే ఎన్నుకున్నారు. ఈ రోజున దేశంలో ఏ రాజకీయ పార్టీతో పొత్తు లేకుండా పోటీ చేస్తూ వస్తున్న ఏకైక పార్టీగా వైసీపీకి రికార్డు ఉంది అంటే అది జగన్ రాజకీయంగా ఆయన వ్యూహంగానూ చూడాలని అంటారు.

**వ్యూహాలు అన్నీ అక్కడే :**
వైసీపీకి సంస్థాగతంగా బలం ఎంత, ఆ పార్టీకి ఉన్న ఇతర బలాలు బలగాలుఎంత అన్న చర్చకు వచ్చినపుడు కొన్ని విషయాలు ఆశ్చర్యంగా ఉంటాయి. మిగిలిన పార్టీల మాదిరిగా వైసీపీలో సభ్యత్వ నమోదు అన్నది పెద్ద కాంపెనియన్ గా చేయడం ఉండదు, పార్టీలో అంతా ఒక సైలెంట్ అది జరిగిపోతుంది. ఇక పదవులు ఎంపిక నియామకాలు అన్నీ అధినాయకుడు జగనే చూస్తారు. పార్టీ విధానాలు వ్యూహాలు అన్నీ కూడా ఆయనే. రెండవ మాట ఉండదు మరో ఆలోచన కూడా ఉండదని చెబుతారు. మరి ఇంతలా ఒక నాయకుడి చుట్టూ కేంద్రీకృతమైన పార్టీ దేశంలో మరొకటి ఉందో లేదో ఎవరికీ తెలియదు. కానీ వైసీపీ మాత్రం ఆ విషయంలో భిన్నమైన పార్టీగానే చూడాల్సి ఉంది.

**టీడీపీతో ఢీ కొడుతూ :**
టీడీపీ వయసు చూస్తే నాలుగున్నర దశాబ్దాలు. దాని అధి నాయకుడు చంద్రబాబు అనేక రాజకీయ యుద్ధాలలో ఆరి తేరిన నాయకుడు. సంస్థాగత బలంలో టీడీపీని కొట్టే వారు ఎవరూ లేరు. కానీ అలాంటి పార్టీతోనే వైసీపీ ఢీ కొడుతోంది అంటే అది రాజకీయంగా విశేషమే అని చెప్పాలి. చంద్రబాబు వ్యూహాలకు ధీటుగా ఆయన ఎత్తుగడలను తట్టుకుని ఆయనకు ఎదురు నిలిచి ఒక పార్టీని ఇన్నేళ్ల పాటు నడిపించడం అంటే మాటలు అసలు కాదు, కానీ జగన్ మాత్రం తానే అన్నీ అయి వైసీపీని నడిపిస్తున్నారు. ఇక్కడ ఒక మాట చెబుతారు. బాబు వ్యూహాలు బయటకు కనిపిస్తాయి, జగన్ వ్యూహాలు కనిపించవని, ఆయన సైలెంట్ గానే స్ట్రాటజీస్ డిజైన్ చేసి అమలు చేస్తారు అని అంటారు.

**అదే పార్టీకి శ్రీరామ రక్ష :**
ఇక మరో విషయం ఏంటి అంటే బాబు పొలిటికల్ స్టైల్ వేరు, జగన్ స్టైల్ వేరు. అయినా ఈ రెండు ప్రాంతీయ పార్టీలు ఏపీ రాజకీయాల్లో తమదైన శైలిలో జనాల్లో ఉన్నాయని అంటున్నారు. జగన్ జనాలను నమ్ముకుంటూ ముందుకు సాగుతారు. ఆయనకు నాయకులు తరువాత విషయంగా చెబుతారు. తనను నమ్మి నడిచే వారితోనే తన పయనం అని ఆయన కచ్చితంగా చెబుతారు. లేని వారితో పని లేదని అంటారు. ఇలా చూస్తే కనుక 16 ఏళ్ల వైసీపీ ప్రస్థానంలో తొలి నుంచి ఉన్న వారు ఎందరు ఉన్నారు అన్నది ఒక ప్రశ్న. అయితే ఎవరూ లేకున్నా వైసీపీ ఓటు బ్యాంక్ అలాగే ఉంది. జగన్ ఇమేజ్ అలాగే ఉంది. అందుకే అదే పార్టీకి శ్రీరామ రక్ష అని నమ్మిన క్యాడర్ వైసీపీలో నిండుగా మెండిగా ఉంటారు. వారికి జగన్ అంటే వీరాభిమానం. అలా హార్డ్ కోర్ ఫ్యాన్స్ అనదగిన వారితోనే వైసీపీ కంచుకోట లాంటి టీడీపీని ఢీ కొడుతూ వస్తోంది. భారీ ఓటమి నుంచి కూడా 2029 ఎన్నికల్లో గెలుపు నాదే అని గట్టిగా పిలుపు వినిపిస్తోంది.

# ఏపీకి గుడ్ న్యూస్ చెప్పిన కేంద్రం

**విజయవాడ, మార్చి 12, పెన్ పవర్:**
కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంతో ఏపీకి రిలీఫ్ దక్కింది. జల్‌జీవన్ మిషన్ పథకం అమలు కాలపరిమితిని పెంచడంతో లక్షలాది ఇళ్లకు ప్రయోజనం కలగనుంది. కేంద్రం జలజీవన్ మిషన్ పథకం ద్వారా రాష్ట్రంలోని గ్రామాల్లో ప్రతి ఇంటికి కుళాయి సౌక్యరం కల్పించి సురక్షితమైన నీటిని అందించాలని టార్గెట్ పెట్టుకుంది. ఏపీలో కూడా ఈ పథకాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో ఈ పథకాన్ని సరిగా అమలు చేయలేదనే విమర్శలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తరఫు నుంచి వాటా నిధులు సరిగా ఇవ్వకపోవడంతో జలజీవన్ మిషన్ పనుల్లో ఆలస్యంకాగా.. ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ పథకం గడువు 2024కే ముగిసింది. దీంతో జలజీవన్ మిషన్ పథకాన్ని రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అమలు చేయలేని పరిస్థితి ఏర్పడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు ఈ పథకంపై ఫోకస్ పెట్టారు. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సమయంలో జలజీవన్ మిషన్ పథకం కాలపరిమితిని 2028 వరకు పెంచాలని కోరారు. తాజాగా కేంద్ర కేబినెట్ ఈ జలజీవన్ మిషన్ పథకం గడువును 2028 వరకు పొడిగించింది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని లక్షలాది ఇళ్లకు ప్రయోజనం కలగనుంది. 2019లో కేంద్రం ఈ జలజీవన్ మిషన్ పథకాన్ని తీసుకొచ్చింది. ఆ సమయానికి రాష్ట్రవ్యాప్తంగా 95లక్షల 53వేల 169 కుటుంబాలు ఉంటే.. ఏపీలో 32.18శాతం ఇళ్లకు కుళాయి సౌకర్యం ఉంది. అయితే గత ఐదేళ్లు పథకాన్ని సరిగా అమలు చేయలేదని ఆరోపణలు ఉన్నాయి. కేంద్రం 2019–20 నుంచి 2024–25 వరకు ఈ పథకాన్నిఅమలు చేసేందుకు మొత్తం రూ.16,855 కోట్లు కేటాయించారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.2,324 కోట్లు డ్రా చేసి రూ.2,316 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత.. ఈ ఏడాది ఫిబ్రవరి 6 వరకు ఏకంగా 71లక్షల 52వేల 326 ఇళ్లకు కుళాయి సౌకర్యం కల్పించారని చెబుతున్నారు.. అంటే దాదాపు 75శాతం వరకు ఇళ్లకు కుళాయిలు అందుబాటులోకి వచ్చినట్లు లెక్క. తాజాగా కేంద్రం జలజీవన్ మిషన్ పథకం కాలపరిమితిని పెంచడంతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 24,00,843 ఇళ్లకు ప్రయోజకనం కలగనుంది.

ఈ ఇళ్లకు కూడా కుళాయి సౌకర్యం కల్పించే అవకాశం వచ్చింది. ఇప్పుడు ఈ పథకానికి సంబంధించి మిగిలిన నిధులతో.. మిగిలిపోయిన ఇళ్లకు కుళాయి సౌకర్యం కల్పించనున్నారు. దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాలు మాత్రమే 100శాతం గ్రామాల్లో ఇళ్లకు కుళాయి సౌకర్యం కల్పించాయి.. మిగిలిన రాష్ట్రాల్లో పనులు జరుగుతున్నాయి.. దేశవ్యాప్తంగా చూస్తే ఏపీ 29వ స్థానంలో ఉంది. ఇప్పుడు పథకం కాలపరిమితి పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకోవడంతో.. ఈ పనుల్ని మరింత వేగవంతం చేయనున్నారు.

# బ్యాటింగ్ లెజెండ్ ద్రవిడ్‌కు లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ పురస్కారం!

**రాహుల్ ద్రవిడ్‌కు సీకే నాయుడు జీవిత సాఫల్య పురస్కారం**

**క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా శుభ్‌మన్ గిల్ ఎంపిక**

**టీ20 ప్రపంచకప్ విజేతలతో పాటు పలు జట్లకు సత్కారం**

**దేశవాళీ క్రికెట్‌లో ఉత్తమ సంఘంగా ముంబై క్రికెట్ అసోసియేషన్**

**మార్చి 15న ఢిల్లీలో బీసీసీఐ 'నమన్' అవార్డుల ప్రదానం**



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) వార్షిక అవార్డుల ప్రదానోత్సవానికి రంగం సిద్ధమైంది. ఈ నెల 15న దేశ రాజధాని ఢిల్లీలో 'నమన్' పేరుతో జరగనున్న ఈ కార్యక్రమంలో భారత బ్యాటింగ్ దిగ్గజం, మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌కు ప్రతిష్ఠాత్మక కల్నల్ సీకే నాయుడు జీవిత సాఫల్య పురస్కారం లభించనుంది. అదేవిధంగా, భారత టెస్టు, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను 'ఉత్తమ అంతర్జాతీయ క్రికెటర్' (పాలి ఉమ్రిగర్ అవార్డు) విభాగంలో ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. భారత క్రికెట్‌కు చేసిన సేవలకు గుర్తింపుగా ద్రవిడ్‌ను లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ పురస్కారానికి ఎంపిక చేశారు. ఆయన మార్గనిర్దేశంలోనే భారత్ 2024 టీ20 ప్రపంచకప్ గెలిచిన సంగతి తెలిసిందే. మరోవైపు, 2025లో టెస్టుల్లో 983 పరుగులు, వన్డేల్లో 490 పరుగులతో అద్భుత ప్రదర్శన కనబరిచిన శుభ్‌మన్ గిల్‌కు 'క్రికెటర్ ఆఫ్ ది ఇయర్' గౌరవం దక్కనుంది. టీ20 ప్రపంచకప్ జట్టులో గిల్ సభ్యుడు కానప్పటికీ, టెస్టులు, వన్డేల్లో నిలకడైన ప్రదర్శనతో ఈ అవార్డుకు ఎంపికయ్యాడు. ఈ వేడుకలో... ఇటీవల టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత పురుషుల జట్టు, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ, 2025 మహిళల వన్డే ప్రపంచకప్ గెలిచిన జట్లతో పాటు అండర్-19 ప్రపంచకప్ విజేతలను కూడా బీసీసీఐ సత్కరించనుంది. అయితే, ఇదే రోజున దేశవాళీ టోర్నీల ఫైనల్స్ ఉండటంతో కొంతమంది మహిళా క్రికెటర్లు ఈ కార్యక్రమానికి హాజరుకాలేకపోవచ్చని సమాచారం. దేశవాళీ క్రికెట్‌లో ఉత్తమ పనితీరు కనబరిచిన అసోసియేషన్ గా ముంబై క్రికెట్ అసోసియేషన్ వరుసగా మూడోసారి అవార్డు అందుకోనుంది. వీరితో పాటు రంజీ ట్రోఫీలో అత్యధిక పరుగులు, వికెట్లు తీసిన యశ్ రాథోడ్, యశ్ దూబేలకు మాధవరావు సింధియా అవార్డులు, ఉత్తమ అంపైర్‌గా ఉల్హాస్ గాంధే తదితరులకు కూడా పురస్కారాలు ప్రదానం చేయనున్నారు.

# ఆర్సీబీకి బిగ్ షాక్.. ఐపీఎల్ 2026కి ముందు స్టార్ బౌలర్ దూరం?



**హైదరాబాద్ పెన్ పవర్:** మార్చి 28 నుంచి ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)2026 19వ సీజన్ ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నమెంట్ కోసం క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా వేచి చూస్తున్నారు. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బరిలోకి దిగబోతుంది. ఆ టోర్నీ ప్రారంభానికి ముందే ఆర్‌సీబీకి సంబంధించిన ఒక ఆందోళన కలిగించే న్యూస్ బయటకు వచ్చింది. ఆ జట్టు స్టార్ పేసర్ జాష్ హేజిల్‌వుడ్ ఇంకా పూర్తిగా గాయం నుంచి కోలుకోలేదని తెలుస్తుంది. ఎన్నో ఏళ్లుగా ఐపీఎల్ ట్రోఫీని దక్కించుకోవాలనే కోరికతో బరిలోకి దిగిన ఆర్‌సీబీ 2025లో చివరికి దాన్ని కైవసం చేసుకుంది. ఆ విజయంలో ఆస్ట్రేలియా పేసర్ జోష్ హేజిల్‌వుడ్ కీలక పాత్ర పోషించాడు. గత సీజన్‌లో ఆర్‌సీబీ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా జోష్ నిలిచాడు. ముఖ్యంగా ఫైనల్ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు బ్యాటర్లను ఇబ్బంది పెట్టి మ్యాచ్ ని తమ వైపుకు మార్చడంలో కీలకంగా వ్యవహరించాడు.గాయపడిన హేజిల్‌వుడ్ ప్రతిష్టాత్మకమైన ది యాషెస్ సిరీస్‌తో పాటు భారత్‌లో జరిగిన టీ20 సిరీస్ నుంచి తప్పుకున్నాడు. తాజా సమాచారం ప్రకారం అతడు ఇంకా పూర్తిగా కోలుకోలేదని సమాచారం. ప్రస్తుతం ఫిజియో పర్యవేక్షణలో ఫిట్‌నెస్ సాధించే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో జోష్ ఐపీఎల్ 2026లో ఆడతాడా లేదా అన్నది ప్రస్తుతం సందేహంగా మారింది. అయితే మార్చి 28వ తేదీలోపు అతడు పూర్తిగా ఫిట్ అయ్యే ఛాన్సులు 50-- -50గా ఉన్నాయని టాక్. ఒకవేళ జోష్ హేజిల్‌వుడ్ ఐపీఎల్ కి దూరమైతే.. ఆర్‌సీబీకి బిగ్ షాకే అని చెప్పాలి.

# జస్‌ప్రీత్ బుమ్రా సంచలన నిర్ణయం.. టీ20లకి గుడ్ బై?



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్ లో అద్భుతమైన బౌలింగ్ తో ప్రత్యర్థి బ్యాటర్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన బౌలర్ జస్ప్రీత్ బుమ్రా.. తన యార్కర్లు, పదునైనా బంతులతో ప్రపంచ క్రికెట్‌ను శాసిస్తున్న బుమ్రా.. తాజాగా సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. బుమ్రా నిర్ణయంపై ఫ్యాన్స్ షాక్ అయినట్లు తెలుస్తుంది. టీమిండియా భవిష్యత్తు ప్రణాళికలను చూస్తే ఇది ఒక మాస్టర్ ప్లాన్‌లా కనిపిస్తుంది. వచ్చే 18 నెలల పాటు బుమ్రా టీ20 ఫార్మాట్‌కు దూరంగా ఉండే ఛాన్స్ ఉందని బీసీసీఐ వర్గాలను నుంచి సమాచారం అందుతుంది. ఇది రిటైర్మెంట్ కాదు, కేవలం వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా తీసుకున్న ఒక నిర్ణయం మాత్రమేనని పేర్కొంటున్నారు.

2027లో జరగనున్న వన్డే వరల్డ్ కప్‌పైనే ఇప్పుడు టీమిండియా పూర్తిగా దృష్టి పెట్టింది. ఈ మెగా టోర్నమెంట్‌లో జస్ ప్రీత్ బుమ్రా సేవలు అత్యంత కీలకం కావడంతో.. అతడిని శారీరకంగా, మానసికంగా రెడీ చేసేందుకే బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. దాదాపు ఏడాదిన్నర తర్వాత జరగబోయే ఈ ప్రపంచ కప్‌ను దక్షిణాఫ్రికా, జింబాబ్వే , నమీబియా దేశాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. మొత్తం 14 జట్లు ఈ టోర్నీలో పోటీ పడనున్నాయి. 54 మ్యాచ్‌లు జరగనుండగా, అందులో 44 మ్యాచ్‌లకు సౌతాఫ్రికా ఆతిథ్యం ఇవ్వనుండగా.. మిగిలిన 10 మ్యాచ్‌లను జింబాబ్వే, నమీబియా వేదికలుగా కొనసాగుతాయి. ఇది 2003 ప్రపంచ కప్ తరహాలో జరిగే ఛాన్స్ ఉంది. ఇందులో రెండు గ్రూపులుగా టీమ్స్ విడిపోయి, సూపర్ సిక్స్, సెమీ ఫైనల్స్, ఫైనల్లో పోటీ పడుతాయి. జస్‌ప్రీత్ బుమ్రా వయస్సు, ఫిట్‌నెస్ ని పరిగణనలోకి తీసుకుని.. అన్ని ఫార్మాట్లలో అతడు ఆడి అలసిపోవడం జట్టుకు పెద్ద నష్టం కలుగజేస్తుంది. కాబట్టి, బుమ్రాను వన్డేలు, టెస్టులకే పరిమితం చేసి, వన్డే ప్రపంచ కప్ 2027 కోసం పదును పెట్టాలని టీమిండియా మేనేజ్‌మెంట్ చూస్తుంది. బుమ్రా కూడా ఈ నిర్ణయానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఏదేమైనా, బుమ్రా టీ20 ఫార్మాట్లో కనిపించకపోవడం క్రికెట్ అభిమానులకు లోటుగానే అనిపిస్తుంది. కానీ, 2027లో వరల్డ్ కప్ ట్రోఫీని దక్కించుకోవాలంటే మన బుమ్రా అప్పటి వరకు అద్భుతమైన ఫామ్, ఫిట్‌గా ఉండటం చాలా ముఖ్యం.

# ఐకాన్ స్టార్ నుంచి గ్లోబల్ ఐకాన్ గా!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కెరీర్‌లో అత్యంత కీలకమైన దశలో ఉన్నారు. రాబోయే ఐదేళ్లలో ఆయన లైనప్‌లో ఉన్న సినిమాలన్నీ అనుకున్నట్లుగా విడుదలై బాక్సాఫీస్ వద్ద విజయం సాధిస్తే టాలీవుడ్ స్టార్‌గానే కాకుండా, భారతీయ చిత్ర పరిశ్రమలోనే అజేయమైన గ్లోబల్ ఐకాన్ గా ఎదిగే అవకాశం ఉంది. -పుష్ప-తో ఇప్పటికే పాన్-ఇండియా మార్కెట్‌ను శాసించిన బన్నీ, రాబోయే చిత్రాలతో తన ప్రభావాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది.వచ్చే ఐదేళ్లలో ఆయన లోకేష్ కనగరాజ్, సుకుమార్, త్రివిక్రమ్, సందీప్ రెడ్డి వంగా వంటి అగ్ర దర్శకులతో చేయబోయే సినిమాలు బాక్సాఫీస్ వద్ద వేల కోట్ల వరకు వసూళ్లను సాధించే అవకాశం ఉంది. అనుకున్నది అనుకున్నట్లు జరిగితే గనుక భారతీయ సినిమా చరిత్రలో అత్యధిక కమర్షియల్ స్టామినా ఉన్న హీరోగా బన్నీ నిలుస్తారు. ముఖ్యంగా హిందీ మార్కెట్‌లో బన్నీకి ఉన్న క్రేజ్ అమీర్ ఖాన్, షారుఖ్ ఖాన్ రేంజ్‌కు చేరుకోవడమే కాకుండా, సౌత్ నుంచి నార్త్ వరకు ఏకఛత్రాధిపత్యం వహించే మెగా పాన్-ఇండియా సూపర్ స్టార్ గా బన్నీ అవతరిస్తారు. సాంకేతికంగా , నటన పరంగా కూడా బన్నీ సరి కొత్త శిఖరాలను అధిరోహిస్తారు. త్రివిక్రమ్ సినిమాతో విజువల్ వండర్స్, సందీప్ వంగాతో రా అండ్ రస్టిక్ యాక్షన్ వంటి వైవిధ్యమైన జోనర్లు చేయడం వల్ల, ఆయన నటనలో ఉన్న అన్ని కోణాలు

**కృతి శెట్టి: బేబీ పింక్‌లో బాడీ - గ్లామ్ ఫోటోషూట్ & రైజింగ్ ఫిల్మ్ కెరీర్**





ప్రపంచానికి పరిచయమవుతాయి. ఇది కేవలం బాక్సాఫీస్ నంబర్లకే పరిమితం కాకుండా, గ్లోబల్ బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌లు ,అంతర్జాతీయ చలనచిత్ర వేదికలపై భారతీయ సినిమాకు ప్రతినిధిగా అల్లు అర్జున్‌ని నిలబెడుతుంది. రాజమౌళి సినిమాల తర్వాత ఆ స్థాయి ప్రభావాన్ని చూపగల సత్తా ఉన్న హీరోగా బన్నీ పేరు మారుమోగిపోతుంది.

ఈ ఐదేళ్ల విజయ పరంపర అల్లు అర్జున్‌ను టాలీవుడ్ నెంబర్ వన్ స్థానంలో తిరుగులేని వ్యక్తిగా మార్చేస్తుంది. రికార్డులే కాకుండా, తనకంటూ ఒక సొంత సామ్రాజ్యాన్ని సృష్టించుకుని, భవిష్యత్ తరాల నటులకు ఒక రోల్ మోడల్‌గా నిలిచే అవకాశాలున్నాయి. 2030 నాటికి భారతీయ చిత్ర పరిశ్రమ గురించి ఎక్కడ చర్చ జరిగినా? అల్లు అర్జున్ పేరు మొదటి వరుసలో ఉండటం ఖాయం. ఆ విజయం ఆయనను కేవలం ఒక నటుడిగానే కాకుండా, సినిమా మార్కెట్‌ను శాసించే ఒక మహోన్నత శక్తిగా తీర్చిదిద్దుతుంది. ప్రస్తుతం బన్నీ తమిళ దర్శకుడు అట్లీతో కలిసి ఓ గ్లోబల్ సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో బన్నీ మూడు-నాలుగు గెటప్స్ లో కనిపించ నున్నాడు? అన్న ప్రచారం సినిమాకు అంతకంతకు హైప్ తీసుకొస్తుంది. పాన్ వరల్డ్ లో ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది.

**శివంగి వర్మ సొగసైన లుక్స్**



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com